మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 24 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 12

## పిటీషన్లకు జవాబుదారీగా పరిష్కారం చూపండి



జిల్లా ఎస్పీ పి.జగదీష్ ✦ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 138 పిటీషన్లు

**అనంతపురం సెప్టెంబర్23 మనంన్యూస్ప్రతినిధి :** ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను జవాబుదారీగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి.జగదీష్ ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో జరిగిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని ప్రజల నుండి 138 అర్జీలు స్వీకరించారు. ప్రజల బాధలు, సమస్యలను ఆయన ముఖాముఖి విని పిటీషన్లను స్వీకరించారు. ఈ సందర్భంగా

మిగతా2లో

# సైకో జగన్ సీఎం అయి ఉంటే.. మీ భూములు మాయమయ్యేవి

✦ మీ భూముల రక్షణ కోసమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం ✦ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాలసునీత
✦ వంద రోజుల్లో వందకు పైగా పనులు చేశాం ✦ అందుకే కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలన్న సునీత



సైకో మనస్తత్వంతో ఉన్న జగన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయి ఉంటే.. మీ భూములు ఇప్పటికే కనిపించకుండా పోయేవని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రజల భూములకు రక్షణగా ఉండాలన్న ఉద్దేశంతోనే... ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని అధికారంలోకి రాగానే రద్దు చేసినట్లు ఆమె వివరించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె రాప్తాడు మండలంలో పర్యటించారు.



**రాప్తాడు ,సెప్టెంబర్ 23, మనంన్యూస్:** ముందుగా రాప్తాడు పంచాయతీ రామినేపల్లి, మైనార్టీ కాలనీలలో ఆమె పర్యటించారు. రామినేపల్లిలో పది లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాలను ప్రారంభించారు. మైనార్టీ కాలనీలో 43 లక్షలతో సీసీరోడ్డు, 17 లక్షలతో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ప్రసన్నాయపల్లి పంచా యతీ లోని చిన్మయనగర్లో 50 లక్షలతో

మిగతా2లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు వేగంగా పరిష్కారం చూపించాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, సెప్టెంబర్ 23 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశిం చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని

మిగతా2లో

## రైతుల సంతోషంతోనే రాష్ట్రం సుభిక్షం

సాగునీటిని విడుదల చేసి మాట నిలబెట్టుకున్న...ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**గార్లదిన్నె సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** రాష్ట్రంలోని రైతులందరు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుబిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. సోమవారంమండలం పరిధిలోని పెనకచెర్ల డ్యాంనుండిమిడ్ పెన్నార్ సౌత్ కెనాల్కు అనం తపురం పార్లమెంట్సభ్యులుఅంబికాలక్ష్మీనారాయణ నియోజక వర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, దిసభ్య కమిటీ సభ్యులుముంటిమడుగుకేశవరెడ్డిఆలమ నర్స నాయుడు నాయుడు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్



మిగతా2లో

# ధర్మవరంలో ఉద్రిక్తత...

సబ్ జైలుకు వచ్చిన వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి... పర్యవసానంగా బిజెపి,వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ..అదుపు చేసిన పోలీసులు



ధర్మవరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసిపి.. బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఇదంతా వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రాకతో జరిగిందనే చెప్పాలి. పట్టణంలోని సబ్ జైల్లో ఉన్న తన అనుచరులైన వైసిపి కార్యకర్తలను పరామర్శించడానికి సోమవారం మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కారులో అక్కడికి వెళ్లారు. ఆయనతో పాటు జడ్పీ వైస్ ఛైర్మెన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, వ్యక్తిగత సహాయకులు గుర్రం శ్రీనివాస రెడ్డి లు అయనతో పాటు వచ్చారు. అయితే వారి కార్లను సబ్ జైలు ఎదుట రోడ్డుపై నిలపడం జరిగింది. ఆ సమయంలో అదే రూటులో బీజేపీ నాయకులు కారులో వచ్చారు.

**ధర్మవరం సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** కేతిరెడ్డి కారు అడ్డుగా ఉందని హారన్ కొట్టారు. చేయి చూపించి హారన్ కొట్టడంలో ఉద్దేశ్యం ఏమిటని వెళ్ళవచ్చుకదా అంటూ కేతిరెడ్డి కారు డ్రైవర్ దురుసుగా మాట్లాడడంతో గొడవ మొదలైంది. ఈ విషయంలో చిలికి చిలికి గాలివాన అయినట్లు ఇటు వైసిపి అటు బీజేపీ, టిడిపి, జనసేన పార్టీల కార్యకర్తలు వందల సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కొందరు బీజేపీ కార్యకర్తలు కేతిరెడ్డి కారును ముందుకు కదలనీయకుండా అడ్డుకున్నారు. ఓ బీజేపీ కార్యకర్త కారు బ్యానెట్ పైకి ఎక్కడానికి ప్రయత్నించిగా కేతిరెడ్డి కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో కారు వేగం పెంచడంతో అడ్డుకున్నవారు ఎగిరి క్రింద పడ్డారు. కారు బ్యానెట్ పై ఎక్కబోయిన కార్యకర్త రోడ్డు డివైడర్పై పడి తీవ్రంగా గాయ పడ్డాడు. మరికొందరు గాయాలకు గురయ్యారు. ఈ సంఘటనతో

మిగతా2లో



## గోడిసలపల్లిలో ప్రజా వేదిక

✦ ప్రభుత్వం వచ్చాక వంద రోజులలో సుపరిపాలన అందించేలా చర్యలు
✦ రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం
✦ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు
✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**డి.హిరెహల్, సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం వచ్చాక వంద రోజులలో సుపరిపాలన అందించేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం డి. హీరేహల్ మండలం లోని గొడిసల పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన

మిగతా2లో



## పిటీషన్లకు జవాబుదారీగా పరిష్కారం చూపండి

ఎస్.పి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లను జవాబుదారీగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు.జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకుఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితరఅంశాలపైఫిర్యాదులుఅందాయి. జిల్లా ఎస్.పి పి.జగదీష్ తో పాటు అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు.

# ధర్మవరంలో ఉద్రిక్తత..

రెండు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సంఘటన జరిగిన సందర్భంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి, అతడి అనుచరుడు గుర్రం శ్రీనివాసరెడ్డి లు సబ్ జైలులో ఉన్నారు. వెంటనే అడిషనల్ ఎస్.పి. ఆర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని గుంపులను చెదరకొట్టారు. పరిస్థితి సద్దుమణిగే దాకా బయటకు రాకూడదని కేతిరెడ్డి, అతడి అనుచరులను సబ్ జైలు ఆవరణములోనే ఉంచారు. తెలుగుదేశం కూటమి నేతలు కూడా , కార్యకర్తలతో అక్కడికి చేరుకోవడంతో వారికి సర్దిచెప్పి పంపేసారు.పరిస్థితి అదుపులోకి వచ్చాక కేతిరెడ్డిని, అతడి వర్గీయులను పోలీస్ బందోబస్తుతో ఆయన ఇంటికి చేర్చారు.సబ్ జైలు చుట్టుప్రక్కల ఎవరూ లేకుండా చర్యలు చేపట్టారు.ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ధర్మవరంకు రావడంతో వైసిపి కార్యకర్తల ఉత్సాహం ఉపందుకొని బీజేపీ శ్రేణులపై రెచ్చిపోవడం వల్లనే ఈ సంఘటన జరిగింది. ఇందుపై అడిషనల్ ఎస్.పి.ఆర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు వేగంగా పరిష్కారం చూపించాలి

ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు.అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 510 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతిరోజు అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.అనంతరం వ్యవసాయ శాఖ, అనుబంధ రంగాల ఆధ్వర్యంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమంకు సంబంధించిన పొలం పిలుస్తోంది పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. తదనంతరం మీ విజన్ – మా మిషన్..కలిసికట్టుగా ఆంధ్రప్రదేశ్ ను పునర్నిర్మిద్దాం అంటూ రూపొందించిన స్వర్ణాంధ్ర ఏ 2047 పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంతోషంతోనే రాష్ట్రం సుభిక్షం



నీటిని విడుదల చేసి అనంతరం గంగమ్మకు చీరను సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ గత 2 నెలల నుండి ఇర్రిగేషన్ అధికారులతో నియోజవర్గ నీటి సమస్యల మీద అనేక సమావేశాలు నిర్వహించి,ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన నీటి పారుదల సమావేశంలో నియోజకవర్గ నీటి సమస్యలను మంత్రి పయ్యావుల కేశవ్ ,మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి,కేటాయించిన తేదికంటే 10 రోజులు ముందే నీటి విడుదల చేసి ఇచ్చిన హామీని నెరవేర్చి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాటను నిలబెట్టుకుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో ఆన్ అండ్ ఆఫ్ లో నీటి పారుదల ఉండేది, కూటమి ప్రభుత్వ హయాంలో 130 రోజులు ఒకే విధంగా నీటి సరఫరా ఉంటుందని ఎమ్మెల్యేశ్రావణి తెలిపారు.యువగలం పాదయాత్ర ఇదే గార్లదిన్నె మండలంలో జరిగినప్పుడు యువ నాయకుడు నారా లోకేష్ కి మిడ్ పెన్నర్ డ్యాం సమస్యలు కూడా తీసుకువెళ్ళం, అయన ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని శింగనమల నియోజకవర్గానికి త్వరగా నీటిని విడుదల చేయడానికి తోడ్పడ్డారని తెలిపారు.విడుదల చేసిన నీరు నియోకవర్గంలోని దక్షిణ ఆయకట్టు కాలువ కింద దాదాపు 33,700 ఎకరాలలో పంటల సాగుకు తోడ్పాడుతుందని ఎమ్మెల్యేశ్రావణి తెలిపారు.గత ప్రభుత్వంలోడ్యాంగేట్లు మరమ్మతులు చేయకపోవడంతో 200 క్యూసెక్కుల నీరు వృధాగా పోయిందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 లక్షల రూపాయల ఖర్చు పెట్టి,గేట్లు మరమ్మతులు చేసి,నీరు విడుదల చేసామని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి గాండ్ల విశాలాక్షి,హెచ్ఎల్‌సిడి ఈ చంద్రశేఖర్ , తాసిల్దార్ ఈరమ్మ, ఎంపీడీవో విజయభాస్కర్, గేట్ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ బోలె పాండు, చల్లా నాగరాజ, బాలకృష్ణ, ఇల్లూరు రామాంజనేయులు, సుంకా సామల మధు తదితరులు పాల్గొన్నారు.

# సైకో జగన్ సీఎం అయి ఉంటే.. మీ భూములు మాయమయ్యేవి




అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మొత్తం ఒకేరోజు కోటి 20 లక్షల పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. అంగన్వాడీ ద్వారా అందుతున్న సేవల గురించి ఆమె ఆరా తీశారు. చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. అలాగే అన్నప్రాసన కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్తూ 100 రోజుల పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ అధికారంలోకి రాగానే నియోజక వర్గంలో సిసి రోడ్ల అభివృద్ధి కోసం ఈ 25 కోట్ల రూపాయలు తీసుకొచ్చామన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లన్నీ ప్రారంభమవుతున్నా యన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో కనీసం చిన్న అభివృద్ధి కూడా జరగలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఊపందుకున్నాయని.. పంచాయతీలకు 1600 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినట్లు ఆమె వివరించారు. రైతులకు ఉన్న బకాయిలు కూడా ఇప్పటికే చెల్లించామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాల కల్పన కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వివరించారు. పింఛన్లు కూడా 3వేల నుంచి 4వేలకు పెంచామని.. వికలాంగుల పింఛన్లు కూడా రెట్టింపు చేశామన్నారు. ఓవైపు సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళుతున్నామన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం పింఛన్లు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాల విషయంలో పార్టీలు చూస్తూ చాలామందికి అన్యాయం చేసిందన్నారు. ఇప్పుడు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇతర పథకాలు అందుతాయని ఆమె స్పష్టం చేశారు. త్వరలోనే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తామని పరిటాల సునీత స్పష్టం చేశారు. ప్రజలకు ఇంత మంచి చేస్తున్నాం కాబట్టి.. కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా ఇంటింటికీ వెళ్లాలన్నారు..

# గోడిసలపల్లిలో ప్రజా వేదిక



ఇది మంచి ప్రభుత్వం, ప్రజావేదిక గ్రామసభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతోపాటు అధికారులు క్షేత్రస్థాయి పరిధిలో పర్యటన చేయాలని, వారికి ఒక రోల్ మోడల్ గా నిలుస్తూ తాను మారుమూల మండలాలలో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నామన్నారు. వంద రోజులలో ప్రభుత్వం వచ్చాక ముఖ్యంగా సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, మండల స్థాయి సమస్యలు మండల స్థాయిలో పరిష్కారం కావాలని చర్యలు తీసుకుంటున్నామని, గ్రామంలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని, మండల స్థాయిలో ముఖ్యమైన 100 సేవలు పరిష్కరిం చేందుకు మండల స్థాయిలో సేవల వివరాలను పెట్టడం జరుగుతోందన్నారు. జిల్లా అభివృద్ధి కృషి చేస్తాం.. జిల్లాలో మంచి పరిపాలన ఉండాలని, అధికారులు ఎలా పనిచేయలో సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, సమస్యలు పరిష్కరిస్తామని, గ్రామంలో ఎస్.సి కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఐదేళ్లు అరాచక ప్రభుత్వం చూశామని, ప్రస్తుతం ప్రజాప్రభుత్వం కొలువుదీరిందన్నారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గ్రామంలో, మండలంలో ప్రజా సౌకర్యాలు మెరుగు పరచడం తో పాటు కావాల్సిన వసతులులు కల్పిస్తామన్నారు. ప్రజలందరి కలలను నెరవేర్చడానికి, వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వందరోజుల్లో అనేక కార్యక్రమాలును సీఎం చంద్రబాబునాయుడు అమలు చేశారన్నారు. రాష్ట్రం అప్పు లెక్క తేలని రాష్ట్రంగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబు వచ్చిన తొలి నెలలోనే 7 వేల పెన్షన్ ఇచ్చారని, డిఎస్సి ఫైల్ పై సంతకం చేశారని, స్కిల్ సెన్సెస్ పేరుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందు కోసం వివరాలు సేకరిస్తోందని, రాబోయే రోజుల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకు వెళతామన్నారు. రైతులకు మేలు చేకూరుస్తూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేస్తూ సంతకం చేశారన్నారు. విజయవాడ వరదల సమయంలో వరద బాధితులకు భరోసా, నమ్మకం సీఎం చంద్రబాబు నింపారన్నారు. వచ్చే రోజులు మంచి రోజులని, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అర్హులకు అందిస్తామన్నారు.ఈ సందర్భంగా సాయిల్ హెల్త్ కార్డులను రైతులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్‌కు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు భూమి పూజ చేశారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వారు చెట్లు నాటారు. తద నంతరం గ్రామంలోనిగర్భవతులకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణి సుస్మిత, తహసీల్దార్ అనిల్ కుమార్, మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కాజులూరు మోహన్ రెడ్డి ఎంపీటీసీ మండి మల్లికార్జున మురడి గంగాధర తాయప్పుచ బించే బసప్ప బివిఆర్ వెంకటేశులు దుర్గన్న సర్పంచ్‌చ రుద్రేశ్ పులకుర్తి సర్పంచ కురుబ దోనెప్ప మంజునాథపులుకుర్తిరామన్నహనుమంతు కళ్లెం తిప్పేస్వామి బీమా బోయ నాగ అధికారులు ఎంపీడీవో రఘునాథ్ ఎమ్మార్వో అనిల్ కుమార్ ఏవో బలరాం రావు మండల అగ్రికల్చర్ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి సీఐ వెంకటరమణ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బొమ్మనల్ ఎస్సై నబీ రసూల్ కనేకల్ ఎస్సై నాగ మధు పంచాయతీ కార్యదర్శులు సచివాలయచ సిబ్బంది వెలుగు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.



# పవర్ లూమ్స్ కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

– కమ్యూనిస్టు నాయకులు ఆధ్వర్యంలో పవర్ లూమ్స్ కార్మికులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా.... వీఆర్వోకు వినతి పత్రం

**గోరంట్ల సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** గోరంట్ల మండలంలో పవర్ లూమ్స్ కార్మికులకు ఇంటి స్థలాల గురించి ఎన్నోసార్లు ధర్నాలు,నిరసనలు పోరాటం చేసినా...! కార్మికుల గురించి పట్టించుకుండే అధికారులే లేరని, సోమవారం కమ్యూనిస్టు నాయకులు ఆధ్వర్యంలో మండలపరిధిలోని పవర్ లూమ్స్ కార్మికులు తహసీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పవర్ లూమ్స్ కార్మికులకు హాజరై ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నో సంవత్సరాలుగా పట్టణంలో అద్దె ఇండ్లలో బాడుగులకు ఉంటూ బ్రతికి బ్రతకలేక చాలీ చాలని ఆర్థిక పరిస్థితులతో జీవనం గడుపుతున్న బడుగు జీవులు...ఇంటి అద్దెలు కట్టుకోలేక, కుటుంబ పోషణ, పిల్లల చదువులు, అనారోగ్య పరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతూ విలవిలలాడు తున్న పవర్ లూమ్స్ కార్మికులు ఎన్నోసార్లు రెవెన్యూ అధికారులకు ఇంటి స్థలాలపై వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకుండా పోతుందని, ఈసారైనా మా విన్నపాలుఆలకించి, మా బడుగు జీవులకు ఇంటి స్థలాలు చూపించాలని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చామని, తీరా ఇక్కడ చూస్తే అధికా రులు ఎవరూ లేరని, రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న విఆర్ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు నాయకులు శ్రీరాములు, సుధాకర,మహిళా నాయకురాలు జయ లక్ష్మమ్మ, కళావతి, సుకన్య, గీత, సుశీలమ్మ, సోమందపల్లి చాంద్బాష, కార్మిక సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి వెంకటేష్, సభ్యులు,వి బాబు, మహేష్, శంకర,మనోహర,సురేష్ బాబు, శేషాద్రి,మేస్త్రి సీన,శివ శంకర తదితరు 50 మంది పైగా పవర్ లూమ్స్ కార్మికులు పాల్గొన్నారు.



# దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తాం

ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు – ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు చేరువగా ఉండి ప్రజా పాలనతో వంద రోజులు పూర్తి చేసుకున్నందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అనంతపురం జిల్లా కుందుర్పి మండల మాలయనూరు గ్రామంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్య అతిథిగా హాజరై కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పాంప్లేట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మహిళలకు దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ కూటమి ప్రభుత్వం అందిస్తుంది మహిళలకుఉచితబస్సు కూడా త్వరలోనే ప్రకటించి అమలు చేయనున్నారు కర్ణాటక బోర్డర్ కు దగ్గర్లో ఉన్నగ్రామాల్లోగతప్రభుత్వ నాయకులు వ్యాసనాలకు బానిసలుగా చేశారు రాష్ట్రంలోని దెబ్బ తిన్న రోడ్లన్ని త్వరలోనే కొత్తగా ఏర్పాటు చేయనున్నారు గతపాలకులఅసమర్థత వాళ్ళ ఇంటింటికి కుళాయి పథకాలు అందకుండా పోయాయి వాటిని కూడా త్వరలోనే ప్రతి ఇంటికి నీటి కుళాయిలు వేస్తారు







# పారిశుధ్య కార్మికుల కోసం స్వచ్ఛతా హి సేవ ఉచిత ఆరోగ్య శిబిరం



**పుట్టపర్తి సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు.స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి మున్సిపాలిటి పరిధిలో జనకి రామ్మయ్య కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మెడిసిన్ ఇవ్వడం కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులు వారి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యఅధికారులు, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుమ్మేపల్లిలో సర్పంచ్ డేగల లలితమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



**సింగనమల సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గుమ్మేపల్లిలో సింగనమల నియోజకవర్గ శాసన సభ్యురాలు బండారుశ్రావణి శ్రీ సూచన మేరకు సర్పంచ్ డేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగంగా స్వచ్ఛత కార్యక్రమం సచివాలయం సిబ్బంది శానిటేషన్ సెక్రేటరిలు డోర్ టు డోర్ అవగాహన కల్పించటం, తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించటం అవగాహన కల్పించటం, స్కూల్‌లలో శానిటేషన్ పై అవగాహన కల్పించటం, ఇంటింటి చెత్త సేకరణ పై అవగాహన కల్పించటం, మొక్కలు నాటుట మొదలగు విషయాలపై గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా బాల్యవివాహాలపై అవగాహన చేయడం జరిగిందిప్రజలకు వివరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు నాగరాజు నవీన్ లక్ష్మిదేవి మహిళా పోలీస్ లక్ష్మిదేవి ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి నాగేశ్వరావు అంగన్వాడీసిబ్బందివార్డు నెంబర్ పవిత్ర తెలుగుదేశం నాయకులు లక్ష్మయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు బాలిరెడ్డి మల్లికార్జున కురుబ ఓబిలేసు ఓబుళతి జనార్దన్ వెంకటేష్ పెద్ద ఓబయ్య గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కళ్యాణదుర్గం పట్టణంలో మొబైల్ షాప్ యజమానులు బంద్

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో మొబై ల్ షాప్ యజమానులు బంద్ పాటిస్తున్నారు సుమారు 250 మొబైల్ షాప్‌ల యజమానులు బంద్‌లో పాల్గొంటున్నారు. దీనికి కారణం పట్టణంలోని మొబైల్ యాక్సెసరీస్ అమ్మే హోల్సేల్ వ్యాపారి రిటైల్ అమ్మకాలు జరుగు తుండటంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని దీనికి పరిష్కార మార్గం అధికారులు ప్రజా ప్రతినిధులు చూపాలని మొబైల్ షాపుల రిటైల్ వ్యాపార స్తులు కోరుకుం టున్నారు.




ఎనిమిది సంవత్సరాలుగా ఈ తంతు కొనసాగుతున్న మార్వాడి వ్యాపారస్థుడి నిరంకుశ వైఖరికి స్వస్తి పలకలేదని దీని మూలంగా ప్రత్యక్షంగా 250 మొబైల్ షాపుల యజమానులు పరోక్షంగా ఆ షాపులపై ఆధారపడి జీవనం సాగి స్తున్న నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. మాతాజీ మొబైల్ దుకాణం యజమానికి కేవలంహోల్సేల్ వ్యాపారం మాత్రమే చేసుకునేలా ఆదేశాలుఇవ్వాలనిసంబంధిత అధికారులకు ప్రజా ప్రతినిధులకు నిరుద్యోగులు కోరుకుంటున్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**కళ్యాణ్‌దుర్గం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనలతో కళ్యాణదుర్గం మునిసిపాలిటీ పరిధిలోని 23వ వార్డు న్యూ ఏస్సీ కాలనీ నందు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమము నిర్వహించిన బూత్ కమిటీ సభ్యులుయినా ప్రసాద్ నారాయణ స్వామి బంగారం శీనా రమేష్ తిప్పన్న రామచంద్ర తిమ్మా యలమకూరు చాంద్ బాషా మాబు సంగప్ప సచి వాలయం సిబ్బంది షఫీ తేజ గీతతో కలిసి నిర్వహించారు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఈ వందరోజుల కాలంలో తెలుగుదేశం పార్టీ వల్ల జరిగిన మంచి గురించి వివరిస్తూ ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించి పాంప్లెట్లను అందించారు అలాగే వారి ద్వారా సమస్యలను సమాచారాన్ని తెలుసుకోవడంకోవడం జరిగింది.



# పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన మేఘన అనంతపురంలో ఓ ప్రైవేట్ కళాశాలలో బీఎస్సీ ఎంఎల్టీ చదువుతుండగా ఫీజు కట్టలేని స్థితిలో ఉండగా దాతల సహకారం కోరింది ఈ విషయం తెలుసుకున్న ఆంధ్ర బ్యాంక్ ఉద్యోగి లోకేష్ 17వేల రూపాయలు చెక్కురూపంలోఅందించారుజూనియర్కళాశాలలెక్చరర్లుబాపూజీ చిక్కబొమ్మన్న బిర్యాని సెంటర్ రఘు టీచర్ వినోద్ కుమార్ విద్యార్థిని మేఘన కుటుంబ ఆర్థికస్థితి గతులను లోకేష్ కు వివరించగా తన వంతు సహాయంగా విద్యార్థిని తండ్రిజ్ఞానసుందర్‌చెక్కుఅందించారు. ఉన్నత చదువులు చదివి మరికొందరికి ఉపయోగపడాలనిఆకాంక్షిస్తూలోకేష్ తన వంతు సాయాన్ని చాటుకున్నారు



# చంద్రబాబుతోనే ఏపి అభివృద్ధి సాధ్యం

- రైతుల కష్టాలు స్వయంగా చూశా...వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటా - అతి త్వరలో బుక్కపట్నం, మారాల రిజ్వాయర్‌కు కృష్ణా జలాలు తీసుకొస్తా

- ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన పాముదుర్తి ప్రజలు...





**బుక్కపట్నం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుక్కపట్నం మండలం పాము దుర్తి పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. అంతకు ముందు గ్రామస్తులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి డప్పు వాయిద్యాల మధ్య టపాసులు కాల్చి పూలవర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. తొలి సారి పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యేకి పూలవర్షం కురిపించి ప్రజలు నీరాజనాలు పలికారు. అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమ పాలన సాగుతోందని, గత ఐదేళ్లలో జరిగిన విధ్వంస పాలన తో రాష్ట్రం ఆర్థికంగా బాగా దివాలా తీసిందని,అప్పుల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ కు ఆపద్భాంధవుడిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వంద రోజులు దిగ్విజయంగా పాలనసాగిస్తున్నారని,గతఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో తూచా తప్పకుండా అమలు చేస్తామని, గత వైసీపీ పాలనలో రైతులు తీవ్ర కష్టాలను ఎదుర్కొన్నారనీ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చంద్రన్న ప్రభుత్వ



మని, రైతుల కళ్లల్లో కన్నీళ్లు రాకుండా వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని,. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉన్నంత వరకు రాష్ట్రంలో ఆదర్శ పాలన కొన సాగుతుందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మిగతా అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు దీటుగా తయారు కావడం ఖాయమని, పుట్టపర్తి నియోజ కవర్గంలోని బుక్క పట్నంచెరువు, మారాల రిజ ర్వాయర్ కు అతి త్వరలో కృష్ణా జలాలు తీసుకొచ్చి అన్న దాతలను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గంలోని 195 చెరువులకు నీళ్ల బాధ్యత తీసుకుంటానని ఈ విష యంపై ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి ఇప్పటికే తీసుకుపోయామని . అమ డుగురు ఓడి చెరువు నల్లమాడ మండలాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందరినీ నీవ జలాలను తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి నిధుల విడుదలకు ప్రత్యేకంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే సింధూర రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, ఎంపీడీవో, మండలం పిఆర్ ఆర్డబ్ల్యూఎస్,విద్యుత్ ఇరిగేషన్, విద్య, వైద్యం వ్యవసాయ ఇతర శాఖల అధికారులు, స్థానిక టీడీపీ,జన సేన ,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని నాశనం

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్



**అనంతపురం సెప్టెంబర్ 23 మనం న్యూస్ ప్రతినిధి :** గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ధ్వజమెత్తారు. సోమవారం ఆయన నగరంలోని సాయినగర్ లో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.కనీసం ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు.తమ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 16వేల పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేయడం జరిగిందన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను కూడా వై.ఎస్.జగన్ మూసివేశాడన్నారు.నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను తమ ప్రభుత్వం తెరిపించడం జరిగింద`న్నారు. అదేవిదంగా సామాజిక భద్రత పింఛన్లురు.రెండువేల నుంచి రు.మూడు వేలు చేసేందుకు వారికి ఐదేళ్ల కాలం పట్టిందన్నారు.తమ తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాగానే రు.4వేలకు పింఛన్ మొత్తాలు పెంచడం జరిగిందన్నారు. రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు కూడా తామే చెల్లించామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రు.1600 కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.నగరంలో ప్రధాన సమస్యగా ఉన్న నడిమివంక,మరవ వంకల సైడ్ వాల్స్ నిర్మిస్తామన్నారు. రు.124కోట్ల అంచనాలకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు అంగీకారం తెలిపారన్నారు.త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, డంపింగ్ యార్డ్ తరలింపు వం టివి అమలు చేసి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు. కాగా ఆయన వంద రోజుల తెలుగుదేశం కూటమి ప్రభుత్వ పాలనపై ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో టి డి పి, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర విజన్ - 2047 ప్లాన్‌పై ప్రభుత్వానికి సూచనలు,అభిప్రాయాలను అందజేయండి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లా ప్రజలకు పిలుపు

**పుట్టపర్తి సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** స్వర్ణాంధ్ర విజన్ – 2047 ప్లాన్‌పై ప్రభుత్వానికి సూచనలు/అభిప్రాయాలను అందజేసి.. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. మీ స్మార్ట్ ఫోన్ నుండి.. http://swarnandhra.ap.gov.in/Suggestions. లింక్‌తో వచ్చే క్యూ ఆర్ కోడ్ ద్వారా పాల్గొని.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఫోటోతో పాటు సంతకంతో కూడిన సర్టిఫికేట్ ను స్వీకరించండి.క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేసే విధానంమొదట పేరు నమోదు చేయండి, మొబైల్ నంబర్‌ను నమోదు చేయండి (ఓటీపీ మొబైల్‌కి పంపబడుతుంది) ఓటీపీని నమోదు చేయండి ధృవీకరించండి తదుపరి జిల్లాను నమోదు చేయండి, వయస్సును నమోదు చేయండి,లింగాన్ని నమోదు చేయండి, వృత్తిని నమోదు చేయండి, ఇ–మెయిల్ చిరునామాను నమోదు చేయండి శ్రీ సత్య



సాయి జిల్లాలోని కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతరం పై కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, డి ఆర్‌డిఏ పిడి నరసయ్య, సిపిఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

**అనంతపురం సెప్టెంబర్ 23 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగర శివారులోని నేషనల్ పార్క్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్త మృతి చెందారు.అనంతపురం నుంచి నాగర్ కోయిల్ వెళ్తున్న టమోటా లోడ్ ఐచర్ వాహనం నగర శివార్లలోని నేషనల్ పార్కు వద్ద పక్కనే వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని డీ కొంది. ద్విచక్ర వాహనంలో వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు.వీరిని గుత్తి మండలం అప్పేదొడ్డి గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి, రంగమ్మ దంపతులుగా గుర్తించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.జేసిబితో టమోటా లారిని తీయించి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా చేశారు.



# కదిరి లక్ష్మీనరసింహాలయంలో శాసనాల పరిశీలన

**కదిరి సెప్టెంబరు 23 మనంన్యూస్:** కదిరి లక్ష్మీనరసింహాలయంలోని పలు శాసనలను చరిత్రకారులు మైనాస్వామి,కె.ఆర్.నరసిం హన్,ధనపాల్ లతో కలసి కార్యనిర్వహణాధికారి వి.శ్రీనివాస రెడ్డి సోమవారం నాడు పరిశీలించారు.శాసనాల ద్వారా గుడి చరిత్రను మైనాస్వామి కూలంకషంగా వివరించారు.శాసనాల పరిరక్షణకు తన వంతు కృషిచేస్తానని ఈ.ఒ.చెప్పారు. శాసనాల పరిశీలనలో భాగంగా తూర్పు రాజ గోపురం ముందున్న అతి పెద్ద దీప స్తంభంపై గల శాసనాన్ని చరిత్రకారులు పరిష్కరించారు.విజయనగర సామ్రాజ్య చక్రవర్తి రెండో విరూపాక్ష రాయ ప్రతినిధి లక్ష్మణదాస కొడుకు తాండబ సామాన్య శకం 1469లో దీప స్తంభాన్ని నిలబెట్టారు. దీప స్తంభం శ్రీ నరసింహ స్వామి ప్రతిరూపమని శాసనం పేర్కొంటున్నది.కాగా విజయనగర సామ్రాజ్య స్థాపకులైన హరిహర –బుక్కరాయల కాలంనాటి సంస్కృత శాసనాలను చరిత్రకారుడు మైనాస్వామి గుర్తించారు. శాసనాల సంరక్షణలో భాగంగా కదిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో అవగాహన కార్యక్రమాన్ని చరిత్రకారులు నిర్వహించారు. శాసనాలను చదవడం, శాలివాహన శకం నుంచి సామాన్య శకంలోకి తేదీలను మార్చుకోవడం వంటి అంశాలను ఆయన వివరించారు. తూర్పు–పడమర రాజగోపురం ద్వారాల్లో, గుడి దక్షిణ గోడ, తూర్పు ప్రాకారం పై పూర్తిగా చెరిగిపోయిన శాసనాల ఆనవాళ్లను గుర్తించడం జరిగింది. ఆలయాల వెలుపల–లోపలి గోడలను శుభ్రం చేసేటప్పుడు శాసనాలను చెరిపి వేస్తున్నారని చరిత్రకారుడు ఆవేదన



చెందుతూ తన వెంట ఉన్నవారికి చెరిగిన శాసనాలను చూపించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ నిర్మాణాన్ని తెలిపే సామాన్య శకం 1352 నాటి మొదటి బుక్కరాయల శాసనాన్ని మైనాస్వామి చూపించారు. ఆ శాసనాన్ని బట్టి ఆలయ నిర్మాణం–ప్రధాన గోపురం అప్పటికే పూర్తి అయి ఉండవచ్చు. రెండో హరిహర రాయలు, ఆయన కుమారుడు ఒకటో దేవరాయలు, విరూపాక్ష రాయలు, శ్రీకృష్ణదేవరాయలు తదితరుల శాసనాలను సంరక్షించుకోవాలని చరిత్రకారులు విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, న్యాయవాది సుబ్బరాజు గుప్త, నాగరాజు, ఆలయ సిబ్బంది, పలువురు పుర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పరిసరాల్లో స్వచ్ఛతను కాపాడే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ



### కార్మికుల బాగోగుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు – ఎమ్మెల్యే రాజు ఎంపి పార్థ

**మడకశిర,సెప్టెంబర్ 23,మనంన్యూస్:** గ్రామాల్లో, పట్టణాల్లో పరిసర ప్రాంతాలను స్వచ్ఛ తగా కాపాడే పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎంపి బికె పార్థసారథిలు తెలిపారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో సోమవారం పారిశుధ్య కార్మికులకోసం ప్రత్యేక వైద్యశిబిరంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి ఆరోగ్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి అనుదినం తెల్లవారేసరికి రోడ్లు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ స్వచ్ఛత కోసం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులకు వారి ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంలో భాగంగానే కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు మడకశిర ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. ప్రతి పారిశుధ్య కార్మికులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాల్సిందిగా వారు కోరారు. ఆస్పత్రి వైద్యులు పారిశుధ్య కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే, ఎంపిలు పలుసూచనలు, సలహాలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్లు శశిరేఖ, ఆస్పత్రి సిబ్బంది, పారిశు ధ్య కార్మికులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఆస్పత్రి భివృద్ధి కమిటీ సభ్యులు టిడి పల్లి మంజునాథ్ గౌడ్, అశ్వర్థ, కృష్ణమూర్తి తదితరులు ఎన్డిఏకూటమి నాయకులు,పాల్గొన్నారు.



# నేను ఎమ్మెల్యే కాకముందు వేరు.. నేడు పరిస్థితి మారింది

### అవినీతికి పాల్పడితే సహించేది లేదు – నగరపాలక సంస్థ గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం సెప్టెంబర్ 23**
**మనం న్యూస్ ప్రతినిధి :**
నేను రాకముందు వేరు... నేను వచ్చాక వేరు.. ఇది అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరపాలక సంస్థ ఉద్యోగులకు ఇచ్చిన వార్నింగ్. గతంలో ఏం జరిగిందో పక్కన పెట్టండి.. ఇప్పటి నుంచి పరిస్థితి మెరుగు పడకపోతే చర్యలు తప్పవని ఆయన ఉద్యోగులను హెచ్చరించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగినగ్రీవెన్స్‌కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజల సమస్యలు ఓపిగ్గా అడిగి తెలుసుకున్నారు. కాగా కార్మికుల పనిముట్ల కోసం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలియజేయగా ఎమ్మెల్యే దగ్గుపాటి వారిని వారించారు. సమస్య ఏంటో చెప్పాలని, నిరసనలు అవసరం లేదన్నారు. గతంలో పరిస్థితిని వదిలేయండని,ఇప్పుడు మీకేం కావాలని వారిని ప్రశ్నించారు. ఏళ్ళు గడుస్తున్నా కార్మికులకు పనిముట్లు ఇవ్వడం లేదని కార్మిక సంఘాల నాయకులు ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. గతంలో కోటి 60 లక్షల రూపాయలతో నిధులు డ్రా చేశారన్న అంశాలను కార్మికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన తీవ్రంగా స్పందించారు. వెంటనే చీపుర్లు, ఇతర పనిముట్లు మొత్తం ఇవ్వాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. గత వైసిపి ప్రభుత్వంలో కోటి 60 లక్షలతో పనిముట్ల కోసం డబ్బులు డ్రా చేస్తే అవి ఎక్కడికి వెళ్లాయని అధికారులను ఆరా తీశారు. దీనిపై కచ్చితంగా విచారణ జరుగుతుం



దన్నారు. వదిలే ప్రసక్తే లేదన్నారు. ప్రస్తుత పాలకవర్గం, మేయర్, మాజీ ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# స్వచ్ఛ హీ సేవలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్యసేవలు



**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందుస్వచ్ఛహిసేవకార్యక్రమంలోభాగంగా పారిశుద్ధ కార్మికులకు స్వచ్ఛతాహి సేవ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ , బీజేపీ రమేష్ రెడ్డి ,పార్థ సారథి తదితరులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మి కుల కోసం వుమ్మడి కూటమి ప్రభుత్వం ఆలోచించి స్వచ్ఛతాహి సేవ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని. అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కార్మికులకు పెద్దపీట వేయడం ఎంతో గర్వకారణమని ఆయన చూపిన మార్గంలోనే మేమంతా నడుస్తామని తెలియజేశారు. మరియు ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు పెద్ద ఎత్తు సహకరించిన హాస్పిటల్స్ సూపర్డెంట్ రోహిల్ కుమార్, వైద్యులు డేవిడ్ రాజు , రాజేష్ , అరుణ ,నందిత లకు మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ నిజాముద్దీన్ మరియు మున్సిపల్ సిబ్బందికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంజలి,9వ వార్డు కౌన్సిలర్ దుర్గా నవీన్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్య క్షురాలు భాగ్యలక్ష్మి, రవితేజారెడ్డి,సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ,శంకర్, వినయ్‌పారిశుద్ధ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాముదుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ..

- పాముదుర్తి హైస్కూల్లో ఉపాధ్యాయురాలుగా విద్యార్థులకు పాఠాలు బోధించిన ఎమ్మెల్యే
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీమంతం కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి



**బుక్కపట్నం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** పాముదుర్తి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి తనిఖీ చేశారు. ప్రజ లకు ఏ రకాలు మందులు అందుబాటులో ఉన్నా యో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్య ంగా గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే మందులు టానిక్ వంటి మెడిసిన్ ను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే పాము కాటు నివారణకు మందులు అందు బాటులో ఉంచుకోవాలని తెలిపారు కాలం తీరిన మందులను తిరిగి వెనక్కి పంపాలని గడువు ఉన్న మందులను మాత్రమే ప్రజలకు అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార వారోత్సవాల కార్యక్ర మానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు అందించాలని అక్కడ ఉన్న ఐసీడీఎస్ అధికారు లకు సూచించారు. అక్కడే ఉన్న గర్భిణీ స్త్రీలకు పసుపు కుంకుమ ఇచ్చి ఎమ్మెల్యే సీమంతం కార్యక్ర మంనిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాము దుర్తీ హైస్కూల్లో చదివే 10 వతరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. సైన్స్ సబ్జెక్టును ఎంచుకొని విద్యార్థులకు బోర్డుపై చిత్రాన్ని గీసి పిల్లలకుఅర్థమయ్యేలాచెప్పారు. ఎమ్మెల్యే కాకుండా ఉంటే పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలలో ఒకయజ మానిగాకాకుండా ఒకఉపాధ్యాయురాలుగా విద్యా ర్థులకుపాఠాలుచెప్పేవ్యక్తిగానిలిచిపోయిందని అన్నా రు. దేవునిఆశీస్సులతో విద్యార్థులకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

# అనంతలో చమన్ సాబ్ కుమారుడి జన్మదిన వేడుకలు



**అనంతపురం సెప్టెంబర్ 23**
**మనంన్యూస్ :**
పరిటాల రవీంద్రకు కుడి భుజంగా ఉన్న దివంగత మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చమన్ సాబ్ గురించి తెలియని వారెవరూ ఉండరు. ఆయన కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తియర్ కూడా రాజకీయ వారసుడిగా ఎదుగుతున్నాడు. ఆయన జన్మదిన వేడుకలు సోమవారం అనంతపురంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, స్నేహితులు, బంధుమిత్రులు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ శింగనమల నియోజకవర్గ అధ్యక్షులు హోట్టు మహమ్మద్ అర్షద్, బుక్కరాయసముద్రం మండల జనసేన ప్రధాన కార్యదర్శి అరటి తాహిర్,తదితరులు పాల్గొన్నారు.

# పూలపల్లిలో ఎన్టీఆర్ సృజల స్రవంతి శుద్ధ నీరు ప్లాంట్ ప్రారంభం

– ఎమ్మెల్యే రాజు



**అగళి (మడకశిర), సెప్టెంబర్ 23,మనంన్యూస్:** అగళి మండలం, కోడి పల్లి పంచాయతీ, పూలపల్లిలో ఎన్టీఆర్ సృజలస్రవంతి శుద్ధ తాగునీరు ప్లాంటేషన్‌ను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రారంభించారు. ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేతో పాటు స్థానిక జడ్పీటీసీ ఉమేష్ ఆచారి, స్థానిక సర్పంచ్ నరసింహమూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ కుమార్ స్వామి తదితరులు హాజరై వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిం చడంతో గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు ఎమ్మెల్యే రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ హరి, స్థానిక కూటమి నాయకులు రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోమందేపల్లిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

### తొమ్మిది లక్షల విలువగల బాణసంచా సీజ్

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** మండల కేంద్రంలో సోమవారం ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వ హించారు. ఏకకాలంలో పలుచోట్ల దాడులు నిర్వహించారు. కొంత కాలంగా మండల కేంద్రంలో అక్రమంగా బాణ సంచా నిలువ ఉంచి లావాదేవీలు నిర్వహిస్తున్న సోమందేపల్లి కి చెందిన వినోద్,రవి అనే ఇద్దరిపై రైడ్ చేసి వారి దగ్గర నుండి సుమారు 9 లక్షల రూపాయలు విలువ కలిగిన బాణా సంచాను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మరికొందరు దాడులు జరుగుతున్నాయి అన్న ముందస్తు సమాచారంతో బా నా సంచాను మరొక చోటికి తరలించడం పోలీసుల కళ్ళు కప్పి మాయం చేయడం జరిగింది. దాడుల్లో పట్టుబడ్డ ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఇకపై ఎవరైనా అక్రమంగా బాణసంచా నిల్వ ఉంచినా, అమ్మినా వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. .



# అంగన్వాడిలు బలోపేతనికి ప్రభుత్వం కృషి అభినందనీయం

– గర్భిణీ స్త్రీలను దీవించిన ఎమ్మెల్యే ఎంపిలు



అమరాపురం, సెప్టెంబర్ 23,మనంన్యూస్: అంగన్వాడీలు బలోపేతనికి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎంపి బికెపార్థసారథిలు తెలిపారు. అమరాపురం మండలం, నిద్రగట్టలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంగన్వాడీలసమక్షంలోగర్భిణీస్త్రీలకుసాంప్రదాయ బద్ధంగా అన్ని హంగులతో సీమంతంకార్యక్రమాన్నినిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, ఎంపిలు హాజరై స్వీట్లు అందించి, అక్షింతలువేసి దీవించారు. ఈ సందర్భంగాఏర్పాటుచేసినపౌష్టిక ఆహారాలు, పండ్లు, కాయగూరలు, ధాన్యలు తదితర ఆహార పదార్థాల స్టాల్ ను సందర్శించి ఐసిడిఎస్ అధికా రులు, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలోప్రభుత్వంఅందిస్తున్నప్రతిసేవలను, పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు సక్రమంగా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీ, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా దీక్ష చేపట్టిన జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం సెప్టెంబర్ 23 మనంన్యూస్: తిరుమల లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలు కలపడంతో పుణ్యక్షేత్రం అపవిత్రం అయ్యిందని జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ధర్మవరంలో సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి దీక్షను చేపట్టారు. ఆయన ఉదయమే కొత్తపేటలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించి దీక్షను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి కలిపి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఇటువంటి వారిని క్షమించ కూడదన్నారు. తిరుమల పవిత్రతను అపవిత్రం చేసిన మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్మోహన్ రెడ్డి, టిటిడి మాజీ ఛైర్మెన్లు సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఈ.ఓ ధర్మారెడ్డిలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కోరడం జరిగిందన్నారు.

## మంత్రి ఆదేశాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

31 లక్షలతో కాంపౌండ్ వాల్ పనులు

సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 23 మనంన్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేతజోళీశాఖ మాత్యులు సవితమ్మ ఆదేశాల మేరకు బీసీ హాస్టల్ భవనానికి నలువైపులా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి పనులు ప్రారంభించినట్లు మాజీ సింగిల్ విండోఅధ్యక్షులు డివి ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం జిల్లా మంత్రి సవిత మండల కేంద్రంలో సుడిగాలి పర్యటన నిర్వహించి ఒక కోటి 72 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ,ఈ సంద ర్భంగా సోమందేపల్లి మండల కేంద్రంలోని బాలికల బిసి హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణానికి 31 లక్షలు మంజూరు చేయడం జరిగింది.సోమవారం హాస్టల్ కాంపౌండ్ వాల్ పనులు వేగవంతం చేసారు గుత్తేదారు డివి ఆంజనేయులు. దగ్గరుండికాంపౌండ్‌వాల్ పనులను పర్యవేక్షించారు.కార్యక్రమంలో తేదేపా నా యకులుపందిపర్తిశ్రీనివాసరెడ్డిమరికొందరుటిడిపి నాయకులు పాల్గొన్నారు...



# జన్మదినం సందర్భంగా క్రీడా వస్తువులకు విరాళం



చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 23 మనంన్యూస్ : తెలుగుదేశం పార్టీ చెన్నే కొత్తపల్లి మండలం, చెన్నేకొత్తపల్లి పంచాయతీ అధ్యక్షులు ఈడిగ చెన్నకేశవ గౌడ్ కుమారుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి యశ్వంత్ గౌడ్ జన్మదినం సందర్భంగా 5000 రూపాయలు క్రీడా వస్తువులకు విరాళం ఇవ్వడం జరిగింది. క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈడిగ చెన్నకేశవ గౌడ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం శుభ పరిణామం అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసం,ఏకాగ్రత, ఆరోగ్యంగా ఉంటారు. ఆటలు పోటీలలో గెలుపు ఓటములు సహజం అయితే విద్యార్థులు పట్టుదలతో పాల్గొనాలి. విద్య, క్రీడలు రెండు అవసరం క్రీడా సర్టిఫికెట్ల వలనవిద్యార్థులు బంగారు భవిష్యత్తు బాటలు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఓబులమ్మ, మాజీ ఎంపీపీ అంకే అమరేంద్ర,పాఠశాల కమిటీ చైర్మెన్ హరి, వడ్డే శ్రీనివాసులు, అమరేంద్రరెడ్డి, మండల అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓ వృద్ధురాలకు ఆశ్రయం ఇచ్చిన తులసీదామా వృద్ధాశ్రమ నిర్వాహకుడు

వయసు మళ్ళిన వృద్ధురాలును రోడ్డుపై పడేసిన దుర్మార్గులు



మడకశిర, సెప్టెంబర్ 23,మనంన్యూస్: ఎవరో గుర్తుతెలియని దుర్మార్గులు వయసు మళ్ళిన ఓ వృద్ధురాలును రోడ్డుపై పడేసిపోవడంతో సమా చారం అందుకున్న వృద్ధాశ్రమం నిర్వాహకుడు అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించిన సంఘటన సోమవారం మడకశిర మండలంలో చోటుచేసు కుంది. మడకశిర పట్టణ సమీపంలోని పెనుకొండ రోడ్డులో గల శ్రీ తులసిదామ వృద్ధాశ్రమం నిర్వా హకుడు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి.సోమవారం గుర్తు తెలియనివ్యక్తులు ఒక వృద్ధురాలని తీసుకొని వచ్చి రోడ్డుపక్కన వదిలారు.ఈ విషయాన్ని గమనించిన రోడ్లో వెళ్లేప్రజలు తనకు పక్క సమాచారం తెలుపగా వృద్ధురాలి దగ్గరకువెళ్లి ఆ వృద్ధురాలికి ధైర్యంచెప్పి నడిచే ధైర్యం లేకున్నాను కష్టపడి ఆవృద్ధురాలిని ఆశ్రమంలోనికితీసుకునివచ్చి ఆశ్రయంకల్పించడం జరిగిందన్నారు. వృద్ధురాలిని విచారించగా నాకు ఎవరూలేరు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. వాళ్ళఒకరు కదిరిలో ఉన్నారు, నాకు భోజనం పెట్టేవారులేరు. నన్ను చూసినవారు తీసుకువచ్చి ఇక్కడ వదిలి వెళ్లారని ఆమె తెలియజేసింది. మరి ఆ వృద్ధురాలిని చేరదీసి వృద్ధాశ్రమం నందు సాక ర్యాలుచూసుకుంటూవృద్ధాశ్రమం నందుఉం చుకు ందాం అన్న నిర్ణయం తీసుకున్నమన్నారు. ఇలా ంటి మానవత్వం లేని కుమారులు ఇంత నీచంగా ప్రవర్తించడం మంచి పరిస్థితి కాదని ఆయన విరుచుకు పడ్డారు. సుమారు 90 సంవత్సరాలు వయసులో ఉన్న ఈ వృద్ధురాలికి ఇలాంటి కష్టం రావడందురదృష్టకరమనిఆయన కంట తడపెట్టా రు. కుమారులను విచారించి ఆ వృద్ధురాలిని చూడాల్సిన అవసరం వారిపై ఎంతైనాఉందని శ్రీ తులసిదామ వృద్ధాశ్రమం వ్యవస్థాపకుడు, ఏపీఎస్ ఆర్టీసి డ్రైవర్ తిమ్మప్ప తెలిపారు.

# మెడిసిన్‌లో ర్యాంక్ సాధించిన పేద విద్యార్థి మోహన్

ఉన్నత చదువులకు చేయూత నిచ్చిన ఎమ్మెల్యే రాజు వైసిపి నాయకుడు జనార్దన్ రెడ్డిలు



మడకశిర, సెప్టెంబర్ 23,మనంన్యూస్: మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన వైబి హళ్లికి చెందిన కూలీ కొండప్ప కుమారుడు కె. మోహన్ మెడిసిన్‌లో ర్యాంక్ సాధించి కర్నూలు ప్రభుత్వ మెడికల్ కాకశాలలో సీటు దక్కించుకున్నప్పటికీ ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో విద్యార్థి తల్లిదండ్రులు మండలంలోని బుళ్ళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యులు కె. విశ్వనాథ్‌తో తమ బాధలను విన్నవించుకోవడంతో తక్షణమే స్పందించిన ఎచ్ఎం ఎమ్మెల్యే ఎంఎస్ ఎంఎస్ రాజు దృష్టికి తీసుకెళ్లి వివరించగా అతను మెడిసిన్ విద్యార్థి మోహన్ కు స్టడీ మెటిరియల్ అందిస్తానని భరోసానివ్వగా,దుబాయ్ లో ఉంటున్న వైబి హళ్లి గ్రామానికి చెందిన వైఎస్ జనార్దన్ రెడ్డికి ఇదే విషయాన్ని ఫోన్లో వివరించగా తక్షణమే స్పందించిన జనార్దన్ రెడ్డిమోహన్ ఫీజులు తాను చెల్లిస్తానని భరోసా నిస్తూ తక్షణ సాయంగా రూ 25 వేలు ఫోన్ పే ద్వారా అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏదిఏమైనను పేద కుటుంబంలో జన్మించి మెడిసిన్ ర్యాంక్ సాధించిన మోహన్ కు దాతలు మంచి మనసుతో ముందుకొచ్చి ఆశీర్వదించాల్సిందిగా కుటుంబ సభ్యులు కోరారు.

# అమరాపురంలో బ్లాక్ యూనిట్ ల్యాబ్ రటరీ ఏర్పాటుకు భూమిపూజ

ప్రతి పేదవాడి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం భరోసా – ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





అమరాపురం, సెప్టెంబర్ 23,మనంన్యూస్: ప్రతి పేదవారి ఆరోగ్య భద్రత కు ప్రభుత్వం భరోసానిస్తుందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. మం డలకేంద్రమైన అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ 50 లక్షలతో కొత్తగా మంజూరు చేసిన బ్లాక్ యూనిట్ ల్యాబ్ రెటరీ భవనం నిర్మాణంనకు సోమవారం ఎమ్మెల్యేతో పాటు హిందూపురం ఎంపి పార్థసారథిలు కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలలో కార్పొరేట్ అస్పత్రులకు దీటుగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అస్పత్రుల అభివృద్ధికి ప్రతేక కృషి చేస్తున్నారన్నారు. ఆస్పత్రి లో వైద్యులు అందుబాటులో ఉండి పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. నియోజకవర్గంలో చాలామంది కూలి పనులు చేసుకుంటూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నార న్నారు.ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకుండా ప్రభుత్వ అస్పత్రిలో సత్వర వైద్యం అందించేలా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాజు వివరించారు.వారు అస్పత్రిని సందర్శించి, ఓపి రిజిస్ట్రేషన్, మందుల రిజిస్టర్ తదితర వాటిని తనిఖీ చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మాజీ జడ్పీటీసీ, టిడిపి సీనియర్ నాయకుడు కె. నరసింహామూర్తి,మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప,ఆర్ అండ్ బి అధికారులు,కాంట్రాక్టర్ రవీంద్ర చౌదరి,అస్పత్రి డాక్టర్లు, సిబ్బంది మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, మీనాక్షి రామిరెడ్డి,క్లస్టర్ ఇంచార్జీ గౌడనకుంట జయరాం,మండల అధికార ప్రతినిధి మారుతి ప్రసాద్,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ్రయం ఇప్పించండి

### అధికారులను కోరిన మాతృశ్రీ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి



**అమడగూరు సెప్టెంబర్23 మనంన్యూస్ :** మండల పరిధిలోని గాజులపల్లి కూడలివద్దఉన్నటువంటి మాతృశ్రీ వృద్ధాశ్రమానికి ఆశ్రయం కల్పించమని నిర్వా హకురాలు అధికారులను కోరింది ఇప్పుడు ఉన్న ప్రభుత్వం నిర్మించి ఉన్న బిల్డింగ్ నందు అనుమతి తీసుకుని 20 మంది వృద్ధులకు సేవా దృక్పథంతో ఆశ్రమం నిర్వహించబడుతుందని కానీ అదే బిల్డింగ్ నందు నిరూపయోగంగా మరొక గది ఉండడంతో దానిని వాడుకునేందుకు వీలుగా అనుమతి ఇవ్వాలని ఆమె కోరారు. ఆశ్రమంలో ఉన్న వారికి స్థలం సరి పోకపోవడంతో వృద్ధులు చాలా ఇబ్బంది పడుతు న్నారని కావున అధికారులు స్పందించి ఆశ్రమ నిర్మాణం అయ్యేంతవరకు ఆగదిని తమకు ఉపయోగకరంగా ఉండడానికి వాడుకునేలా అనుమతులు ఇవ్వాల్సిందిగా మండల ఎంపీడీవో మునియప్ప కి వినతి పత్రం అందజేశారు. ఎంపీడీవో మునియప్ప మాట్లాడుతూ ఆ గదిని పరిశీలించి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని ఆశ్రమ నిర్వాహకురాలుకి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునియప్ప, ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ్ జ్యోతి పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలను కాపాడే బాధ్యత మనందరిదీ



**అమడగూరు సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ ఐక్యవేదిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అతి పవిత్రంగా కొలిచే దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదంలో గత అధికారులు కల్తీకి పాల్పడుతూ జంతువుల కొవ్వును, ఫిష్ ఆయిల్ ను, వినియోగించడంలో కోట్లాదిమంది హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని వీరిపై కఠినంగా విచారణ జరిపి నిందితులకు కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ధర్మ ప్రచారకర్త శ్రీనివాస్ గుప్తా,ప్రఖండ కార్యదర్శి రమేష్, ఓం ప్రకాష్ స్వామి, మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు అంజి,తదితరులు పాల్గొన్నారు

# పొలంబడి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి



**ఆమడగూరు,సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** రైతుల సాగుచేసిన వివిధ పంటలు అధిక దిగుబడి పొందెందుకు ప్రభుత్వం పొలంబడి కార్యక్ర మం నిర్వహిస్తుందని మండల వ్యవసాయ అధికారి వెంకటరమచారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతు సాగుచేసిన పంటలకు వ్యాధులు ప్రబలకుండా, అధిక దిగుబడి వచ్చేందుకు ప్రభుత్వం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈనెల 24 నుంచి డిసెంబర్ 31 వరకు పొలంబడి పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి వారంలోనూ మంగళ, బుధ వారాలలో పొలంబడి పిలుస్తుంది కార్యక్రమం ఉంటుందన్నారు. పొలంబడి ముఖ్య ఉద్దేశం రైతుల సాగుచేసిన పంటలకు వ్యాధులు సోకకుండా , పంటలు అధిక దిగుబడి వచ్చేందుకు వ్యవసాయ సిబ్బంది రైతులకు తగు సూచనలు చేస్తారని ఆయన తెలిపారు. పొలంబడి కార్యక్రమాన్ని మండల రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తున్న మంచి ప్రభుత్వం

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ – సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రభుత్వ వంద రోజుల పాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారు – ఎంపీ లక్ష్మీనారాయణ





**గార్లదిన్నె సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రజలకిచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని సింగనమల ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు . కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తోందని, ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని ఆమె కోరారు. సోమవారం మండల పరిధిలోని పెనకచర్ల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ , ముంటిమడుగు కేశవరెడ్డి ఆలం నరస నాయుడు కు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి ఎమ్మెల్యే వందరోజుల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను స్వయంగా అంటిం చారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లా డుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వందరోజుల్లోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని చెప్పారు. చెప్పిన విధంగానే క్రమం తప్పకుండా 1వ తేదీకి పింఛన్ల పంపిణీ, అన్నా క్యాంటిన్లలో 5 రూపాయలకే పేదప్రజల ఆకలి తీర్చడం, డీఎస్సీ నోటిఫికేషన్ వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. రాబోయే దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. వరదల విపత్తు రాకపోతే ఇప్పటికే సూపర్ సిక్స్‌లోని మరికొన్ని పథకాలు అమల్లోకి వచ్చేవని ఆమె చెప్పారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త పింఛన్ల నమోదుకు యాప్ ఓపెన్ అవుతుందని, ఆ రోజు నుండి 15 రోజుల పాటూ లబ్దిదారులు తమ పేర్లు నమోదు చేయించుకోవచ్చునని, వారందరికీ నవంబర్ 1వ తేదీ నుండి పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.. నిరంతరం ప్రజలకు మేలు చేయాలని ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొండంత మనోధైర్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యతమనందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ వంద రోజుల పాలనతో ప్రజలతో ఇది మంచి ప్రభుత్వమని అనిపించుకున్నామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పెనకచెర్ల, ఇల్లూరు గ్రామ పంచాయితీ లకు స్వచ్ఛ భారత్ కింద 2 ట్రాక్టర్లు పంపిణీ చేశారు. .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఈరమ్మ , ఎంపీడీవో విజయ భాస్కర్, యువోఆర్‌డి వెంకటలక్ష్మి, ఏవో సోమ శేఖర్,మాజీ జెడ్పిటిసి గాండ్ల విషాలాక్షి గేట్ కృష్ణారెడ్డిచల్లానాగరాజ మండల కన్వీనర్ పాండు, సామల మధు రాయుడు తదితరులు పాల్గొన్నారు



# అట్టహాసంగా యువనేత ఉమర్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు – రక్తదానం.. ఆసుపత్రి వద్ద అన్నదానం



**అనంతపురం, సెప్టెంబర్ 23, మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువ నేత, మాజీ జెడ్పీ ఛైర్‌పర్సన్ కీ.శే.చమన్‌సాబ్ తనయుడు ఉమర్ ముక్తియార్ జన్మదిన వేడుకలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. స్థానిక ఉమర్ స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చమన్ సాబ్ అభిమానులు.. అనంతపురంలోని వారి ఇంటికి చేరుకుని యువనేత ఉమర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే టీడీపీ నాయకులు ఎస్ఆర్ లోకేశ్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయ కులు నరసింహా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటి వద్ద రక్తదాన శిబిరంఏర్పాటుచేయగా పెద్ద ఎత్తున యువకులు





రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమంఏర్పాటు చేశారు. ఆకలితో ఉన్న ఎంతో మంది రోగులకు, వారి బంధువులకు అన్నదానం చేయడంతోవారంతాయువనేత ఉమర్‌ను ఆశీర్వదించారు.ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దులీప్ ట్రోఫీ టోర్నమెంటు నిర్వహణ విజయవంతం

### – ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను సన్మానించిన ఎల్.ఆర్.జీ స్కూల్ పూర్వ విద్యార్థులు

### – ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్ లో త్వరలో మహిళల అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్



**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 23, మనంన్యూస్ :** జాతీయ స్థాయిలో మూడువారాలపాటుదులీప్ ట్రోఫీ టోర్నమెంటు విజయవంతంగా నిర్వహించినందుకు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను తాను చదువుకున్న ఎల్.ఆర్.జీ స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం నేతలు సోమవారం ఉదయం ఘనంగా సన్మానించారు. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలోని అనంతపురం జిల్లాలో స్పోర్ట్స్ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తున్న మాంచో ఫెర్రర్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు. ప్రాంతంలోని పేదరికం నిర్మూలన కొరకు తాగునీటి, విద్యా సౌకర్యాలను ఏర్పాటు కోసం కృషి చేయడంలో ఆర్డిటి సంస్థ ముందంజలో ఉన్నదని గుర్తు చేశారు. త్వరలో మహిళల అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించే అవకాశం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్ కు రానున్నదని ఈ సందర్భంగా మాంచో ఫెర్రర్ వారికి తెలిపారు. ఎల్.ఆర్.జీ పూర్వ విద్యార్థుల సంఘం నాయకురాలు వసుంధర, పూర్వ విద్యార్థులైన బీజేపీ రాష్ట్ర నాయకులు లలిత్ కుమార్, టీచర్ సునీత, సినీ యాక్టర్, షార్ట్ ఫిలిం మేకర్ రంజిత్, ఫైనాన్షియర్, లక్ష్మీప్రసాద్, హర్షద్ జైన్, వి.ఎం.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్మోహన్ రెడ్డి

### నిర్వాహకం వల్ల ఆగిన ప్రాజెక్ట్ పనులను పునః ప్రారంభిస్తాం - రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** జగన్మోహన్ రెడ్డి నిర్వాహకం వల్ల ఆగిపోయిన హంద్రీనీవా పనులను తిరిగి పునః ప్రారంభించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నడుం బిగించింది రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు. సోమవారం మధ్యాహ్నం రాయదుర్గం మండలం 74 గ్రామం వద్ద మెగా డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను సందర్శించారు. అక్కడే విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమకు జీవనాడి అయినా హంద్రీనీవా కు 500 కోట్లు ఖర్చు పెట్టలేని రాయలసీమ ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని కాలువ విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో హంద్రీనీవా, గాలేరు, ఈ రెండు ప్రాజెక్టుల కోసం ఆనాడు చంద్రబాబు 8 వేల 500 కోట్లు రూపాయలు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి నిర్వాహకం వల్ల ఆగిన హంద్రీనీవా పనులలో భాగంగానే జలవనుర్ల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు క్షేత్రస్థాయిలో రెండు రోజులపాటు జిల్లాలో పర్యటించారని అన్నారు. జీడిపల్లి, భైరవాన్ తిప్ప ప్రాజెక్ట్ పనులను పునః ప్రారంభించాలని నిన్నటి రోజున మంత్రిని కోరినట్టు వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి తొలి దశ పనులకు నిధులు విడుదలయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మహానీయుడు రాయలసీమ దత్త పుత్రుడునని ప్రకటించు



కోవడంతో పాటు రాయలసీమ రైతుల బాధలను తీర్చడానికి మొట్టమొదటిసారిగా ఆలోచన చేసిన వ్యక్తిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు, ఆయన ఆలోచనల ఫలితంగానే పురుడు పోసుకున్న హంద్రీనీవా, సుజల స్రవంతి, తెలగంగ, గాలేరు నదిని ప్రాజెక్టు లను నేడు రాయలసీమకు త్రాగు, సాగునీటి అవసరాలు తీర్చే అత్యంత ప్రధానమైన ఓనర్లుగా మారాయని గుర్తు చేశారు. ఆ పరంపర పనులను చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ 2014 నుండి 19 మధ్యకాలంలో వేల కోట్ల రూపాయలు దాదాపు 8 వేల 700 కోట్ల రూపాయలు ఒక్క హంద్రీనీవా, గాలేరు నది రెండు ప్రాజెక్టులకే ఖర్చు చేశారు. వీటిని ఒక కొలిక్కి తీసుకువచ్చిన నేపథ్యంలో దాన్ని కొనసాగించడానికి 2019-24 మధ్యకాలంలో వైసీపీ ప్రభుత్వంలో 500 కోట్లు కూడా హంద్రీనీవాకు ఖర్చు పెట్టని ద్రోహి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ఈ రాయలసీమ రైతాంగాన్ని రక్షించడానికి స్వయంగా జల వనరుల శాఖ నిమ్మల రామానాయుడుని కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకి పంపించారన్నారు. హాయ్ నా నేరుగా సందర్శించి మల్యాల నుండి జీడిపల్లి వరకు తొలి దశ హంద్రీనీవా కాలవ సామర్థ్యాన్ని 3 వేల 850 క్యూసెక్కులు పెంచే విధంగా చర్యలు చేపడుతున్నట్టు, వచ్చే నెలలో దీనికి సంబంధించిన ప్రతిపాదనకు తుది రూపు ఇస్తామని హామీ ఇచ్చారు. ఒక్కసారి హంద్రీనీవా కాలవ సామర్థ్యం పెరిగితే జీడిపల్లి ఆధారంగా నిర్మాణంలో ఉన్న జీడిపల్లి బైరవంతప్ప ప్రాజెక్టు కలలు నెరవేరు తాయి, తప్పకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులను త్వరలో ప్రారంభం చేయాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గం ఎమ్మెల్యేగా నేను ఈ మంత్రిని కోరినట్టు తెలిపారు. ఆయన ఎందుకు స్పందించి కూడా హామీ ఇచ్చారన్నారు. భైరవన్ తిప్ప ప్రాజెక్టు కళ్యాణదుర్గం, రాయదుర్గం రెండు నియోజకవర్గాలకు అత్యంత కీలకమైన ప్రాజెక్టులు కాబట్టి దీన్ని కూడా ముఖ్యమంత్రి ఆదేశాలతో ముందుకు తీసుకెళ్తామని మంత్రి మాకు హామీ హామీ ఇచ్చారన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి జీడిపల్లి భైరవాన్ తిప్ప ప్రాజెక్టు ఆగిన పనులను తీసుకురావడంతో పాటు పనులను ప్రారంభించే దిశగా తొలి దశలో భూసేకరణకు అవసరమైన నిధులను విడుదల చేసే విధంగా ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణకు సంబంధించిన కోర్టు కేసులను సత్వరం పరిష్కరించాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణకు సంబంధించిన కోర్టు కేసులను సత్వరం పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ జాతీయ రహదారులు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్, ఏపీ ట్రాన్స్కో, రైల్వే ఏపీఐఐసీ, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్.హెచ్- 544డి, ఎన్.హెచ్ -42, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్, ఏపీ ట్రాన్స్కో, రైల్వే ఏపీఐఐసీకి సంబంధించిన భూసేకరణ, భూ కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఆయా శాఖల అధికారులమధ్యసమన్వయంఉండాలని, భూసేకరణసజావుగా నిర్వహించాలని, నివేదికలనుసకాలంలో పంపించాలన్నారు. కోర్టు కేసులు పరిష్కరించేందుకుచర్యలుతీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్డీఓలు శ్రీనివా సులురెడ్డి, వసంతబాబు, ఆయామండలాలతహసీల్దార్లుకలెక్టరేట్‌జి-సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నేషనల్ హైవే, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# జోరుగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం





**చిలమత్తూరు, సెప్టెంబర్ 23, మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు విజయవంతమైన సందర్భంగా స్థానిక కూటమి నేతలు మండలవ్యాప్తంగాఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విస్తృతంగా చేస్తున్నారు. పలగలపల్లి పంచాయతీ బండపల్లి గ్రామంలో 100 రోజుల పరిపాలన గురించి సచివాలయ సిబ్బందితో కలిసి వైస్ ఎంపీపీ బయప్ప, టీడీపి భూత్ కన్వీనర్ డి.నరసింహయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీవాసులు, నాగప్ప, వేణుగోపాల్, లోకేష్ వెంకటేష్, మహేష్, శీనా, జనసేన మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటాద్రి, పృథ్వి, గంగరాజు, వెంకటేష్, తదితరులు ఇంటి ంటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. చిలమత్తూరు పంచాయతీ పాతచామల పల్లిలో జనసేన మండల అధ్యక్షుడు చిన్న ప్రవీణ్, జగదీష్ నారప్ప, మణికంఠ, టిడిపి నాయకులు విశ్వనాథ్ రెడ్డి, లక్ష్మీ నారాయణప్ప, నరసింహప్ప తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తామని కూటమి నాయకులు తెలిపారు. సోమగట్ట పంచాయితీలో టీడీపీ నాయకుడు రంగప్ప నాయకత్వంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగనవాడి కేంద్రాల ఆయా పోస్టకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోండ

### సూపర్వైజర్ జ్యోతి



**గార్లదిన్నె సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** మండల పరిధిలోని కల్లూరు సెక్టార్ పరిధి లోని అంగన్వాడి కేంద్రం కల్లూరు 3 కల్లూరు4కేంద్రాలకుసంబంధించి అంగన్వాడీ కేంద్రాలలో ఆయా పోస్టులకు నియామకాలు చేపడుతు న్నందున అంగన్వాడి కేంద్రం కల్లూరు 3 రిజర్వేషన్ ఎస్సీ కల్లూరు 4 బిసిడి ఉన్నందున ఆయా రిజర్వేషన్లకు సంబంధించి నటువంటి మహిళలు నోటిఫికేషన్ వెలువడిన అనంతరం నుండి ఏడు రోజులలోపు అనంతపురం ఐసిడిఎస్ కార్యాల యంలో తమ దరఖాస్తులను అప్లై చేసుకోవాలని వారు తెలియజేశారు విద్యార్హత పదవ తరగతి వయసు 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాలు ఉన్నటువంటి మహిళల నుండి దరఖాస్తుల స్వీకరించబడునని సూపర్వైజర్ జ్యోతిపత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

# కత్రీమల గ్రామంలో 100 రోజుల ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**పామిడి సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని కత్రిమల గ్రామంలో 100 రోజుల మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహి ంచారు. ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ జయరామ్ విచ్చేశారు ,ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తున్న మంచి ప్రభుత్వం అని సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే ప్రభుత్వ వంద రోజుల పాలనను ప్రజలు మెచ్చు కుంటు న్నారు అని ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రజలకిచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడం కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే అన్నారు . కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తోందని, ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని ఆయన కోరారు. ప్రతి ఇంటికి ఎమ్మెల్యే వందరోజుల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను స్వయ ంగా అంటించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూచంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వందరోజుల్లోనే ఎన్నో కార్యక్రమాలుఅమలుచేశారని చెప్పారు. చెప్పిన విధంగానే క్రమం తప్పకుండా 1వ తేదీకి పింఛన్ల పంపిణీ, అన్నా క్యాంటిన్లలో 5 రూపాయ లకే పేదప్రజల ఆకలి తీర్చడం, డీఎస్సీ నోటిఫికేషన్ వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ రాబోయే దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. వరదల విపత్తు రాకపోతే ఇప్పటికే సూపర్ సిక్సోలోని మరికొన్ని పథకాలు అమల్లోకి వచ్చేవని చెప్పారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త పింఛన్ల నమోదుకు యాప్ ఓపెన్ అవుతుందని, ఆ రోజు నుండి 15 రోజుల పాటూ లబ్దిదారులు తమ పేర్లు నమోదు చేయించు కోవచ్చునని, వారందరికీ నవంబర్ 1వ తేదీ నుండి పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నిరంతరం ప్రజలకు మేలు చేయాలని ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొండంత మనోధైర్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యతమనందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ వంద రోజులపాలనతోప్రజలతో ఇది మంచి ప్రభుత్వమని అనిపించుకున్నామని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ముందున్న వైఎస్ఆర్ ప్రభుత్వం రోడ్లను అద్వానంగాఉంచారని ఐదేళ్ల పాలనలో చేయలేనిది ఐదు వారాల్లో రోడ్డు వేసి చూపిస్తామని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, ఈ వో ఆర్ డి శశికళ, ఏవో లీలా వసుంధర, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు యనమల సురేంద్ర

**ఆత్మకూరు, సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** మాదిగ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగాయనమల సురేంద్రను ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పసలూరిఓబిలేసు, జిల్లాఅధ్యక్షులుమదిగుబ్బ ఓబుళప్ప ఆధ్వరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబిలేసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నేటికీ మాదిగలు వివక్షకు గురవుతున్నారని, సరైన ఉపాధి లేక సతమతమౌతున్నారనివాపోయారు. విద్యార్థులకు సరైన వసతులు లేక విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేధన చెందారు. గ్రామీణ ప్రాంతాలలో హరిజన వాడలలో ప్రభుత్వండిజిటల్‌గ్రంధాలయాలుఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, నారాయణ, ఆదినారాయణ, ఓబులు, సర్దానప్ప, విజయ్, పెద్దన్న, గంగన్న తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్‌ను కలిసిన నాయకులు ఎంహెచ్ పిఎస్ బృంధం తహశీల్దార్ లక్ష్మాణాయక్ ను సోమవారం ఆయన కార్యాలయంలోసోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దళితులసమస్యలపైనచర్చించారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందించారు.



# కబ్జా చేసిన పేదల భూమలను తిరిగి బాధితులకు



**– ఎమ్మెల్యే రాజు ప్రత్యేక చొరవతో పట్టాలు పంపిణీ**

**మడకశిర, సెప్టెంబర్ 23,మనంన్యూస్:** కబ్జా చేసిన పేదల భూములను తిరిగి బాధితులకు దక్కేలా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రత్యేక చొరవతో బాధితులకు న్యాయం జరగడంతో ఆ కుటుంబంలో ఆనందానికి అవదులే లేకపోయింది. మడకశిర నగర పంచాయతీ పరిధిలోని చీపులేటి గ్రామంలో వైకాపా ప్రభుత్వంలో మా భూములు కబ్జాకు గురయ్యాయని బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి వివరించడంతో తక్షణమే ఎమ్మెల్యే స్పందించారు.పట్టణ పరిధిలోని చీపులేటిలోకి చెందిన గంగమ్మ, లక్ష్మీదేవి, గణేష్ స్థలాన్ని పలువురు పాల్పడిన కబ్జాపట్ల ఈ విషయం పై 20రోజుల క్రితం ఎమ్మెల్యే రెవిన్యూ అధికారులను పిలిపించి బాధితులకు స్థలాలు వారికే చెందే విధంగా పట్టాలు సిద్ధం చేయాలని ఆదేశించడంతో రెవెన్యూ అధికారులు నష్టపోయిన బాధితులకు పట్టాలు సిద్ధం చేయడంతో సోమవారం ఎమ్మెల్యే రాజు చేతులు మీదుగా పట్టాలు పంపిణీ చేశారు.దింతో బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పరిటాల సునీత చొరవతో రహదారి సమస్యకు పరిష్కారం

**ఇటీవల వర్షాలకు కోతకు గురైన రాప్తాడు-చిన్మయనగర్ రోడ్డు – పంచాయతీ నిధులతో తాత్కాలిక రోడ్డు పనులు చేపట్టేలా ఆదేశాలు**



**రాప్తాడు, సెప్టెంబర్ 23, మనంన్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో రహదారి సమస్యకు పరిష్కారం దొరికింది. గత నెలలో కురిసిన భారీ వర్షాల వలన రాప్తాడు సమీపంలో ఉన్న పండమేరు వాగు.. ఉధృతంగా ప్రవహించింది. ఈ సమయంలో రాప్తాడు నియోజకవర్గకేంద్రం నుంచి జేఎన్టీయూ, చిన్మయనగర్, అనంతపురం వైపుకు వెళ్లే ప్రధాన రహదారి కోతకు గురైంది. దీంతో ప్రతి రోజు అనంతపురం నగరంలోకి వచ్చి వెళ్లే ఉద్యోగులు, చేతివృత్తుల వారు, ఇతర కూలీలు , భవన నిర్మాణ కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పరిటాల సునీతకు తెలియగానే వెంటనే స్పందించారు. తాత్కాలికంగా రహదారిని ఏర్పాటు చేసేలాఆదేశాలు ఇచ్చారు. పంచాయతీ నిధులతో సర్పంచి తిరుపాల్ ఆధ్వ ర్యంలో పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను స్థానిక నాయకులతో కలసి పరిటాల సునీత పరిశీలిం చారు. అటుగా వెళ్లే వాహనదారులు, స్థానికులు పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ... హిందువుల ఆగ్రహ జ్వాలలకు బలి కావడం తప్పదు

**హిందువుల మనోభావాలను దెబ్బతీసిన దుర్మార్గుడు వైయస్ జగన్ – రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**రాయదుర్గం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** దేవదేవుడు తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ.. హిందువుల ఆగ్రహజ్వాలలకు దుర్మార్గులు బలి కావడం తథ్యం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హిందువుల మనోభావాలకు నిలుపుటద్దం తిరుపతి వెంకన్న తియ్యటి లడ్డు, స్వామి దర్శనానంతరం ప్రతి ఒక్కరూ అతి పవిత్రంగా భావించి సొంత ప్రాంతాలకు తెచ్చే లడ్డులో వైసిపి నాణ్యతలేని కల్తి నెయ్యిని ఉపయోగించడం కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీసినట్టే అన్నారు. కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పైన దేవదేవుడు వెంకటేశ్వర స్వామి ప్రసాదంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరగడం అత్యంత బాధాకర మన్నారు. ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలన లో సహజ వనరులను యథేచ్ఛగా దోచు కోవడంతోపాటు, మద్యం అమ్మకాల విపరీతమైన అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయలు కొల్లగొట్టాడు. చివరికి హిందూ మత విశ్వాసాలను దెబ్బతీసే విధంగా అత్యంత పవిత్రమైన వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లో కల్తీ చేసే ప్రసాదాన్ని అపవిత్రంగా మార్చి భక్తుల మనోభావాలను దారుణంగా దెబ్బతీసిన అత్యంత దుర్మార్గుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి, అలాగే జగన్ అండతో వాళ్ళ బాబాయ్ వై వి సుబ్బారెడ్డి, తర్వాత వచ్చిన చైర్మన్ కరుణాకర్ రెడ్డి గాని, ఐదు సంవత్సరాల ఒక దళారీగా వ్యవహరించిన ధర్మారెడ్డి గాని వీళ్ళు అందరూ తిరుమల దేవదేవుడు ప్రసాదాన్ని అపవిత్రం చేయడం లో కీలక పాత్రధారులని, వీళ్లే అసలైన దోషులు, దీనిపై ఉన్నత స్థాయి విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయడానికి మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. ఈ దర్యాప్తు బృందంలోతుగా వెళ్లి ఆ దేవదేవుడు ప్రసాద అపవిత్రతకు కారకులైన వారిని కఠినంగా దండించే విధంగా దర్యాప్తు చేయాలని కోరారు. ఇంతమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన జగన్మోహన్ రెడ్డి, అతని అనియాయుల కోట్లాదిమంది హిందువుల ఆగ్రహ జ్వాలలకు బలికవడం తప్పదు. రాజకీయంగా కోలుకోలేని విధంగా దెబ్బతిన్న జగన్మోహన్ రెడ్డి అతని పార్టీ వైసిపి గానీ భవిష్యత్ కాలంలో ఈ రాష్ట్రంలో రాజకీయాలు చేయడానికి అర్హత లేదని అన్నారు.

# బిసిల కుల గణనపై విజయవాడలో మహాధర్నా కార్యక్రమం

**– అగ్రవర్ణాల ఆధిపత్య పోరుపై బీసీలు గర్జించాలి – రాజ్యాంగ సమానత్వాన్ని సమపర్జించాలి – బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి.**

**– బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేయాలి – మహా ధర్నా పోస్టర్లను విడుదల చేసిన బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**



**రాయదుర్గం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** బీసీల కుల గణనపై విజయవాడలో జరుగు మహాధర్న పోస్టర్లను విడుదల చేసిన బిఎస్పి పార్టీ రాష్ట్ర సెక్రెటరీ చిందనూరు. పట్టణంలోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో వచ్చే నెల 9వ తేదీ బీసీ కులగణన మహాదర్న కార్యక్రమం పై రాష్ట్ర బీఎస్పీ పార్టీ కార్యదర్శి చిందనూరు నాగరాజు సోమవారం పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యంగా మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఆంధ్ర రాష్ట్రంలో కమ్మ మరియు రెడ్ల ఈరెండు కులాల ఆధిపత్యమే నడుస్తుందని బీసీ కులాల వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకుని కులగణన నిర్వహించకుండా ఆధిపత్య పోరుతో ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులుగా రాణిస్తూ బీసీలను అణిచివేసే ధోరణి అవలంబిస్తున్న వ్యవస్థ మరియు అగ్రకుల ఆధిపత్య పోరు పై వచ్చే నెల 9వ తేదీ విజయవాడలో కాన్సిరాం జయంతి సందర్భంగా బీసీ కుల గణన అనే మహా ధర్నా కార్యక్రమాన్ని బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ముఖ్యంగా బీఎస్పీ పార్టీ స్థాపకుడు కాన్సిరామ్ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను కొనసాగించడం కోసం బీసీల ఐక్యత, చట్ట సభల్లో రిజర్వేషన్లు తదితర అంశాలపై రాష్ట్ర బీఎస్పీ పార్టీ విజయవాడ మహాధర్న కార్యక్రమంలో బీసీల మేధావులతో చర్చలు కొనసాగుతాయని చిందనూరు వెల్లడించారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో బీసీ కులాలకు చెందిన కొన్ని డిమాండ్లను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కుల గణన నిర్వహించి బీసీలకు జనాభాను బట్టి పార్లమెంట్ అసెంబ్లీలలో సీట్లు రిజర్వ్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కూడా కులగణన నిర్వహించి స్థానిక సంస్థలలో బీసీలకు నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యత కల్పించాలని, మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా ఉద్యోగాల్లో బీసీ జనాభాను బట్టి కోటాలను నిర్ణయించి బీసీలకు ప్రమోషన్లు రిజర్వేషన్లు ఇవ్వాలని,అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని వారు కొన్ని డిమాండ్లను మహాధర్నా కార్యక్రమంలో ప్రతిపాదిస్తున్నట్లు ఆయన తెలిపారు , రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కులాల మేధావులు నాయకులు ప్రజాసంఘాలు పాత్రికేయ సంఘాలు విద్యార్థి సంఘాలు తో కలిసి బీసీ కులాల ఐక్యత కోసం. రాజ్యాంగ బీసీ కులాల సమపార్జన పోరాటం సాగించాలి అగ్రకులాల ఆధిపత్య పాలనకు చమర గీతం పాడాలని ఆయన పత్రిక ద్వారా పిలుపునిచ్చారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి

**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**కదిరి సెప్టెంబర్ 23 మనంన్యూస్:** కదిరి నియోజకవర్గంలోనిగాండ్లపెంట మండలం కురుమామిడి పంచాయితీ రెక్కమాను గ్రామంలో 4వ రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.అనంతరం స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వంలో అమవుతున్న సంక్షేమ పథకాలు పాలన వ్యవహార తీరు మధ్య ఉన్న తేడాను ప్రజలకు వివరించారు. రాబోవు రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలుపరిచి రాష్ట్రాన్ని అభివృద్ధి పైన వైపు పయనించేలా చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నాడని నిత్య శ్రామికుడిలా కృషి చేస్తున్నాడని నియోజవర్గాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను కూడా మొదటి కూలీల పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున కాకర్స్ పట్టివేత



**చిలమత్తూరు, సెప్టెంబర్ 23, మనంన్యూస్:** మండల కేంద్రంలో అక్ర మంగా విక్రయించేందుకు తెచ్చిన టపాసులను స్థానిక పోలీసులు సోమ వారం సీజ్ చేశారు. ఎస్సై మునీర్ అహ్మద్ తెలిపిన వివరాలు ప్రకారం చిల మత్తూరులోని మోహన్ అనే వ్యాపారి దుకా ణంపై దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచినకాకర్స్‌ను స్వాధీనం చేసుకు న్నట్లు ఎస్సై తెలి పారు. దుకాణం యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# నియోజకవర్గ స్థాయి పోటీలకు పలు జట్లు ఎంపిక

**పుట్టపర్తి సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** మండల స్థాయిలోని గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ నందు పుట్టపర్తి మండలానికి చెందిన పలుజట్లు నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ బొల్లి ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన సోమవారం పుట్టపర్తి ఉన్నత పాఠశాలలో 21, 23 తేదీల్లో వివిధ జట్ల మధ్య పోటీలనిర్వహించారు. ఈ పోటీలలో వాలీబాల్ లో పెదపల్లి, కబాడీ పుట్టపర్తి, కోకోలో,వెంగళమ్మచెరువు,బ్యాట్మింటన్ పుట్టపర్తి, ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని వీరందరూ మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయికి ఎంపికయ్యారు వీరికి నియోజకవర్గస్థాయిలో పోటీలు త్వరలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, రమేష్ బాబు ,రామకృష్ణ సుజాత సుధామణి పీడీలు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాతూరు చెన్నకేశవ స్వామి మాన్యంపై చర్చ...భూమిలో నివసిస్తున్న వారికి న్యాయం జరగాలి

### ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం సెప్టెంబర్ 23 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం పాతూరు చెన్నకేశవస్వామి మాన్యం భూముల సమస్యకు పరిష్కారం దిశగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో దేవాదాయ శాఖ అధికారులు, దేవాలయం భూమిలో నివసిస్తున్న బాధితులు, రెవెన్యూ అధికారులు,ఆలయ ధర్మకర్తతో సమావేశం నిర్వహించారు.గత నాలుగైదు దశాబ్దాలుగా చెన్నకేశవ స్వామి ఆలయ భూముల్లో ప్రజలు నివాసముం టున్నారు.అయితే దేవాదాయ శాఖ వారు ఇటీవల సర్వే నిర్వహించి తమ దేవాలయ స్థలాన్ని ఖాళీ చేయాలని చెప్పడంతో బాధిత ప్రజలు ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు.తమకు న్యాయం చేయాలాని కోరారు. ఇందుపై ఎమ్మెల్యే దగ్గుపాటి సమావేశం నిర్వహించి అందరితో చర్చించారు.గత కొన్ని రోజులుగా ఆలయ భూములపై వివాదం నెలకొంది. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ఆలయ భూమిలో నివాసం ఉంటున్న వారికి మరొకచోట స్థలం చూపాలని ప్రతిపాదన చేశారు. ఇందుకు రెవిన్యూ అధికారులు అనంతపురం నగర పరిధిలో అంత స్థలం దొరకడం కష్టం అన్నారు.ప్రస్తుతం నివాసం ఉంటున్న వారు నివాస స్థలాలకు డబ్బు చెల్లించి శాశ్వత రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని మరో ప్రతిపాదన చేశారు. రెండు అంశాలను పరిశీలించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. త్వరలో ఆలయ భూములపై సమగ్ర సర్వే జరుగుతుందని కనుక అందరూ సహక రించాలని కోరారు. ముఖ్యంగా బాధితులు ఈ విషయంపై రాజకీయాలకు దూరంగా ఉండాలన్నారు.ఈ విష యంలో శాశ్వత పరిష్కారం దిశగా ప్రతి పాదనలుచేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు.



## కలెక్టర్‌ను కలిసిన భూ యజమానులు



**అనంతపురం, సెప్టెంబర్ 23 మనంన్యూస్** : నగరంలోని సెంట్రల్ పార్కు లో ఉన్న భూ యజమానులు సోమవారం కలెక్టర్ వినోద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగాకలిసివినతిపత్రంఅందజేశారు.ఈసందర్భంగా భూ యజమానులు మాట్లాడుతూ 2022లో సెంట్రల్ పార్కు జోన్ సర్వే చేశారన్నారు. 8 మంది సర్వే టీంను ఏర్పాటు చేసి సెంట్రల్ పార్క్ ఏరియాను మొత్తం సర్వే చేసి రిపో ర్టునుఇచ్చారన్నారు.అయినాకూడా ప్రభుత్వ మునిసిపల్ కార్పొరేషన్ భూముల కు ఇంత వరకు ఎలాంటి హద్దులు వేయలేదని, పట్టా భూములకు హద్దులు చూపలేదన్నారు. ఈ విషయంపై పలుమార్లు నగరపాలక సంస్థ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కావున ప్రభుత్వం నిర్దేశిం చినరోడ్డుప్యాట్రన్‌తోపాటుమా భూమి హద్దులు చూపాలని కలెక్టర్‌ను కోరారు.

## కొత్త నాయకత్వంతో ఆర్‌ఈఎఫ్ పునర్వ్యవస్థీకరణ

### వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర



**అనంతపురం, సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరే షన్ (ఆర్‌ఈఎఫ్)ను కొత్త కమిటీల ద్వారా పునర్వ్య వస్థీకరిస్తున్నట్లు ఆర్‌ఈఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ హెచ్.రామచంద్ర తెలియజేశారు. గత నాలుగేళ్లుగా రిజర్వేషన్ ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యల పరిష్కారంలో అద్భుతమైన విజయాలు సాధించిందని, ఫెడరేషన్‌లోకి కొత్త నాయకత్వాన్ని తీసుకోవడం ద్వారా ఆర్‌ఈఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం ప్రస్తుత కమిటీలను రద్దుచేసి కొత్త నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థానిక ఉపాధ్యాయ భవనంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అత్యవసర సమావేశం నిర్వహించగా, సమావేశంలో నాయకులందరూ అభిప్రాయాలు మేరకు ప్రస్తుత ఉన్న కమిటీలు మూడు సంవత్సరాలు కాలవ్యవధి కావడం వల్ల రాష్ట్ర, జిల్లా, తాలూ కా కమిటీలు రద్దు చేయనున్నట్లు రామచంద్ర తెలిపారు. పాత కమిటీల స్థానంలో కొత్తవారికి అవకాశం ఇచ్చి ఆర్‌ఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవం రానున్న నవంబర్ 9 నాటికి అన్ని స్థాయిల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగిందని రామచంద్ర తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉద్యోగుల సమస్యలపై లోత్కైన అవగా హన కలిగి చురుకుగా పని చేయాలనుకుంటున్న ఉద్యోగులకు ఆర్‌ఈఎఫ్ కమిటీల్లో ప్రాధాన్యత ఇవ్వనట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్త కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌ఈఎఫ్ సేవలను విస్తరించబోతున్నట్లు రామ చంద్ర తెలిపారు. సమావేశంలో ఆర్‌ఈఎఫ్ రాయలసీమ అధ్యక్షుడు ఎండి నాగభూషణం, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు సుధాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు, మహిళా నాయకురాలు డాక్టర్ హేమలత, నాయకులు గోపాల్, మల్లికార్జున, రమణ తదితరులు పాల్గొన్నారు.

## వానవోలు పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం..





**గోరంట్ల సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా.. గోరంట్ల మండల పరిధిలోని బాచినపల్లి గ్రామంలో సోమవారం ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనంగా " ఇది మంచి ప్రభుత్వం" పేరుతో ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు కరపత్రాలను స్థానిక టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పంచాయతీ పరిధిలోని గ్రామాలలో నిర్వహిస్తున్నామని,ఇందులో భాగంగా ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి మొదలుపెట్టిన అన్న క్యాంటీన్ల పున ప్రారంభం, రైతులను ఉద్దేశించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అవ్వ తాతల పింఛన్లు ఒకేసారి నాలుగు వేలు పెంచడం, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన జీతాలు ఇవ్వడం, విజయవాడ వరద బాధితులకు అండగా నిలబడిన తీరు, నిరుద్యోగ యువతకు అండగా ప్రకటించిన మెగా డీఎస్సీ...గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తూ వస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వానవోలు గ్రామ పంచాయతీకి సంబంధించిన కూటమి నాయకులు, బాచన్నపల్లి. నాయ కులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ రబీ ఇన్సూరెన్స్‌ను ప్రకటించాలి

### కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి – కలెక్టర్‌కు వినతి

**డి హీరేహాల్ సెప్టెంబర్ 23 మనంన్యూస్** : 2023 ఖరీఫ్ రబీ ఇన్సూరెన్స్‌ను ప్రకటించి, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం 20 వేలు, వ్యవసాయ పంప్ సెట్లకూ స్మార్ట్ మీటర్లు బిగించవద్దని అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఏం. మల్లికార్జున. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గోడసలపల్లి గ్రామానికి ప్రజా వేదిక కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతుల కొరకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని పత్రం అందజేసినట్టు ఆయన తెలిపారు. నేడు పూటమే ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులు కవులు రైతులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడం తోనే ముఖ్యమంత్రి అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చారని, కాబట్టి రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసి కష్టాల సుడిగుం డంలో ఉన్న రైతన్న ఆదుకోవాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం రబీ సీజన్లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి, సకాలంలో వర్షాలు రక అతివృష్టి అనావృష్టి వల్ల సాగు చేసిన వేరుశనగ పప్పు సెనగ మిరప పత్తి



ఆముదం జొన్న కుర్ర మొక్కజొన్న సజ్జ ప్రొద్దుతిరు గుడు, మినుములు పెసలు అలసం దలు సోయా బీన్ వృద్ధులు ఉలవలు తెల్ల కుసుమ పండ్ల తోటలు ఇలా అనేక పంటలు పూర్తిగా నష్టపోయా యని, ముఖ్యంగా మెరుపు పంటకు చివర్లో నీరు అందక లక్ష రూపాయలు వెచ్చించి పెట్టుబ డులు పెట్టి రైతులు తీవ్రంగా నష్టపో యారని ఆ అప్పును ఎలా తీర్చాలో తెలి యక దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారని కాబట్టి ఈ రైతుల కష్టాలను ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులను ఆదుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అలాగే 2023 కర్రీఫ్‌లో 28 మండలాలను రబీలో 14 మండలాల ను కరువు మండలాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి, కేంద్ర కరువు బృందాల జిల్లాలో పర్యటించి కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామన్న నిధులు శూన్యం, కావున రైతులను ఆదుకోవడానికి 2023 ఇన్సూరెన్స్ ను ప్రకటించి రైతుల ఖాతాలోకి జమ చేసి ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వం కేంద్ర బిజెపి ప్రభుత్వ ఒత్తిడితో వ్యవసాయ మోటార్లకు మీటర్ పెట్టేందుకు జీవో నెంబర్ 22 తెచ్చింది, మన జిల్లాలో మీటర్లు పెట్టేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలను రైతులు తిప్పి కొట్టారు, రైతులకు అండగారైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు నిలబడ్డాయి, అలాగే ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ కూడా రైతులకు మద్దతుగా నిలిచింది, ప్రస్తుతంమంత్రిగా ఉన్న లోకేష్ బాబు పగలగొట్టమని ఆనాడు పిలుపు నిచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాకగత ప్రభుత్వం మాదిరి వ్యవహరించడం హేయ మైన చర్య అన్నారు. రైతుల మెడకు ఉరితాడు లాంటి జీవో నెంబర్ 22న వెంటనే రద్దు చేయాలి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించి కొంత మంది అధికారులు రైతులను భయపెట్టి వ్యవ సాయ పంపు సెట్లకు మీటర్లుబిగి ంచేవిధానాన్ని తక్షణం నిలిపివేసి రైతుల ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరిం చాలని కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలని డిమాండ్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## కేతిరెడ్డిని పరామర్శించిన అనంత వెంకటరామిరెడ్డి

**ధర్మవరం, సెప్టెంబర్ 23 మనంన్యూస్** : శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ధర్మవరంలోని సబ్ జైలులో వైసీపీ కార్యకర్తలను పరామర్శించడానికి కేతిరెడ్డి వెళ్లగా కూటమి నేతలు కేతిరెడ్డిని అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు.అడ్డువచ్చిన వైసీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డార న్నారు.ఈ క్రమంలో ధర్మవరంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొందన్నారు.. కేతిరెడ్డిపై దాడికి యత్నించిన విషయం తెలియగానే తాను ధర్మవరం చేరుకొని కేతిరెడ్డిని పరామర్శించి ఘటనపై ఆరా తీశామన్నారు.కూటమి నేతలు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆయన మండి పడ్డారు. శాంతిభద్రతలు పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు., దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి



**పుట్టపర్తి సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలు వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్నా పేర్కొన్నారు. ఆమె సోమవారం పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 76 మంది ఫిర్యాదులు అందజేయగా వారితో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను తెలుసుకుని వీటికి సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఫోన్లో తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మద్దినేని శంకరమ్మ తనపై అదే గ్రామానికి చెందిన గందోడి శ్రీరాములు అనే వ్యక్తి అతని అనుచరులు తమపై దాడికి దిగారని, వారి నుండి ప్రాణహాని ఉందని, గతంలో వారికి చెందిన వేరుశనగ మిల్లు నుండి వస్తున్న దుమ్ము ధూళి మా ఇంటి పై పడుతుందని ఫిర్యాదు చేశామని అప్పట్లో వారిపై కేసు కట్టారని ఆ కేసు విషయంపై వారు రాజీకి రమ్మనగా మేము వెళ్లకపోవడంతో మాపై దాడి చేశారని వారి నుండి తమకు ప్రాణహాని ఉందని మీరే రక్షించాలని ఎస్పీ ముందు కన్నీరు మున్నీరయ్యారు. అదేవిధంగా మహిళా సమస్యలు సైబర్ నేరాలు భూ సమస్యలు ఆన్లైన్ మోసాలు తదితర సమస్యలపై ఎస్పీకి 72 ఫిర్యాదులు అందాయని వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు విజయ్ కుమార్ లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి డి సిఆర్‌బిసిఐ శ్రీనివాసులు సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదానం



**అనంతపురం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, “పుట్టినిల్లు” ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు, ప్రవాస భారతీయులు కల్లమడి రవీంద్రనాథ్, రమాదేవి దంపతుల కుమార్తె సుచరిత పుట్టినరోజును పురస్కరించుకొని, అన్నప్రసాద కార్యక్రమునకు సహకరించారన్నారు. ఈ కార్యక్రమం చేయడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడము ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయమన్నారు. దాదాపు 250 మందికి అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సోదామణి, నబి రసూల్, ఓబులపతి, కిష్టప్ప, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి రెండవవార్డులో ఇదిమంచి ప్రభుత్వం

### జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తి సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** పుట్టపర్తి మున్సిపాల్టీలోని రెండవ వార్డులోసోమవారంఎమ్మెల్యేపల్లెసిందూరరెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాలమేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా టిడిపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పాల్గొని ఇంటింటికి వెల్లి 100రోజులలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమకార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరిం చారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి కన్వీనర్ రామాంజనేయులు,తెలుగు యువతనాయకులు మనోహర్ , మైనార్టీనాయకులుమహమ్మద్ రఫి,శేషు,షామీర్ భాషా,షాకీర్ , పాల్గొన్నారు.



# నాడు వైసిపి పాలనలో గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేస్తే

### - నేడు ఎన్డిఏ కూటమి ప్రభుత్వం గ్రామ స్వరాజ్యం కోసం పాటు పడుతుంది
### - తనను నిండుమనసుతో ఆశీర్వదించిన వారి సేవకు అంకితమవుతాను - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**అమరాపురం, సెప్టెంబర్ 23,మనంన్యూస్:** నాడు వైసిపి పాలనలో గ్రామాలు అభివృద్ధిని గాలికి వదిలేస్తే నేడు ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే గ్రామ స్వరాజ్యం స్థాపనకు సిఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే రాజు తెలిపారు. అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన నిద్రగట్టలో ఇది మంచి ప్రభుత్వంను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేతో పాటు హిందూపురం ఎంపి బికె పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ అవినీతిని ప్రోత్సాహించిన ఓ తెలుగు దినపత్రిక అభివృద్ధిపై మాట్లాడే అర్హత కోల్పోయిందన్నారు. ఎన్నికల్లో నన్ను అక్కున చేర్చుకుని ఎమ్మెల్యేగా గెలిపించిన అన్న దమ్ములు, అక్క చెల్లెమ్మలకు అండగా ఉంటూ సేవకుడిగా రుణం తీర్చుకుంటానన్నారు. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎక్కడ కూడా సీసీ రోడ్డు వేయలేనివారు వంద రోజుల్లో జరిగిన అభివృద్ధి తనపై తప్పుడు వ్రతాలు వ్రాస్తున్న ఆ దినపత్రికకు కనిపించడం లేదానని ప్రశ్నించారు. మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి వచ్చే ఎన్నికల్లో ప్రజల ముందుకు మళ్ళీ వస్తానన్నారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి,ప్రస్తుతం వంద రోజుల్లో జరిగిన అభివృద్ధి పై వైకాపా నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా? అంటూ ఆయన సవాల్ విసిరారు. గతంలో కనీసం తాగునీటి బోర్లకు మరమ్మత్తులు కూడా చేయని వైకాపా నాయకులు నాపై ఏం మొహం పెట్టుకొని మాట్లాడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అమరాపురం మండలం నిద్రగట్ట గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణంనకు రూ. 45లక్షలు, తాగునీటి సమస్య తీర్చడానికి పెద్ద ట్యాంకు నిర్మాణంకోసం రూ. 35 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 100 రోజుల పాలనలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు మడకశిరకువచ్చి వక్క మార్కెట్, పరిశ్రమల ఏర్పాటుకు సహకారం, బైపాస్ కెనాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేసారు. గత ఐదేళ్లలో కనీసం ఒక్క సమస్యలపై వార్తలు రాయని ఆ దినపత్రిక ఈ 100 రోజుల్లో నా సొంత నిధులతో బోర్లు తవ్వించి తాగునీటి సమస్య పరిష్కరిస్తే కనీసం వార్త కూడా రాయలేదన్నారు. చిత్తశుద్ధి లేని ఆ పత్రికను ప్రజలు చదవాల్సిన అవసరం లేదన్నారు. ఆ పత్రికలో విలేఖరులు వాస్తవాలు కాకుండా అవాస్తవాలు రాస్తు న్నారని విరుచుకు పడ్డారు. గత ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని వందరోజుల్లో మేము చేస్తే ఓర్వలేకఆపత్రికలోవిషంకక్కుతూ వార్తలు రాయడం సరికాదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనికూడా చిత్తశుద్ధితో అమలుచేస్తామని ఎమ్మెల్యే రాజు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, అధికా రులు,రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మాజీ జడ్పీటీసీ, సీనియర్ టిడిపి నాయ కుడు కె.నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మండల కన్వీనర్ గణేష్, స్థానిక సర్పంచ్, మండల అధికార ప్రతినిధి మారుతి ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్,తదితరులు,ఎన్డిఏ కుటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# స్వచ్ఛతా హి సేవ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి సెప్టెంబర్ 23 మనంన్యూస్:** కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగాపాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వ్యాధులు పట్ల ప్రజలు అప్ర మత్తంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరుహెల్త్ క్యాంపువిని యోగించు కోవాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గోరంట్ల పట్టణంలో గాంధీ సర్కిల్లో భారీ యాక్సిడెంట్

### యాక్సిడెంట్ సంఘటన స్థలంలోనే మహిళ మృతి - స్థానిక పోలీసులు లారీ స్వాధీనం.. కేసు నమోదు చేసి ధర్యాప్తు

**గోరంట్ల సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలోని మసీద్ సర్కిల్‌కు వెళ్లే దారిలో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మహిళ మృతి చెందారు. ఈ ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు బంధువులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల పట్టణానికి చెందిన గోరంట్ల పంచాయతీ పారిశుద్ధ్య ట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న (ప్రస్తుతం డిప్టేషన్ మీద చిలమత్తూరు పంచాయతీ లో విధులు నిర్వహిస్తున్నారు) మల్లి తన భార్య వేద వతితో కలసి సోమవారం ఉదయం బంధువుల అశుభ



కార్యక్రమానికి ( దినం కార్యక్రమం )వెళ్తున్న సమయంలో గోరంట్ల పట్టణంలో గాంధీ సర్కిల్లో సమీపంలోని మలుపు వద్దకు రాగానే పట్టణంలోని బస్టాండ్ వైపు నుండి లేపాక్షి చెందిన పశువుల ఎరువు తోలె లారీ డీ కొని అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు, మృతురాలు వేదావతికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిసింది. ఈ విషాద సంఘటన తెలుసుకున్న బంధుమిత్రులు సంఘటన స్థలానికి చేరుకుని విషాదంతో బోరున విలపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని ఫస్ట్ మాత్రం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, లారీని పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ యాక్సిడెంట్ ఉదయమే జరగడంతో గోరంట్ల పట్టణంలో సోమవారం అంతా ఈ విషయమే చర్చించుకున్నారు

# మా స్థలాన్ని ఆక్రమించి...మాపై దౌర్జన్యం చేశారు : జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**పుట్టపర్తి సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో తన అనుభవంలో ఉన్న భూమి నీ ఆక్రమించి తమపైదౌర్జన్యానికిదిగుతున్నారని పెడపల్లి గ్రామానికి చెందిన తిరుపాల్ నాయక్ సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పెడపల్లి పంచాయతీ పొలంలోసర్వేనెంబర్ 148-3లో నా అనుభవంలో గలభూమి నందు ,నేను గ్రామంలో లేని సమయం చూసుకొని ఇదే గ్రామానికి చెందిన కొంతమంది టిడిపి సానుభూతిపరులు తన పొలంలోని కొబ్బరి చెట్లు,అల్లి నేరేడు చెట్లను పెకిలించి, కాంపౌండ్ కు నాటిన రాతికూసాలను సైతం పగలగొట్టి ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాభూమినే కాక నా పక్కన గల పంచాయతీకి చెందిన 17 సెంట్లు సైతం ఆక్రమించినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయంపై వారిని నేను ప్రశ్నించగా నాపై దౌర్జన్యానికి దిగారని ఆయన పేర్కొన్నారు. వారి నుండి నాకు ప్రాణహాని ఉందని కావున వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఆయన విన్నవించినట్లు తెలిపారు.

